



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

సోమవారం 09-02-2026 పేజీలు : 19


# ఆర్థికాభివృద్ధికి 'మాస్టర్ ప్లాన్'

- వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌లో ఆర్థిక వెన్నుదన్నుకు ప్రత్యేక స్థానం
- పర్యాటకం, మత్స్యసంపద పెంపునకు భవిష్యత్తు ప్రణాళిక
- సేవారంగానికి అభివృద్ధిలో ప్రత్యేక స్థానం
- మాస్టర్‌ప్లాన్ రోడ్ల వెంబడి అభివృద్ధికి ఆలోచనలు



3 లో

## కార్పొరేటర్ గానే కాదు

# క్రీడల్లోనూ సత్తా చాటిన ఉషశ్రీ

- బ్యాడ్మింటన్ పోటీల్లో కార్పొరేటర్ ఉషశ్రీ 'గోల్డ్' మెడల్స్ జోరు
- జిల్లా స్థాయి మాస్టర్స్ ఛాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాలు కైవసం



6వ పేజీలో

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ రోడ్లను

# త్వరితగతిన పూర్తి చేయండి

☆ జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



3వ పేజీలో

## అప్పన్న సేవలో

# నూతన ఈఓ

- సింహాచలం ఈఓ గా బాధ్యతలు స్వీకరించిన జి.వెంకటరావు
- ఇన్‌చార్జ్ ఈఓ ఎన్. సుజాత నుంచి అధికారిక బాధ్యతల అప్పగింత

2వ పేజీలో



# భోగాపురం భూ సమీకరణ వ్యతిరేక పవనాలు..

- రైతుల గళం.. వ్యతిరేక నినాదం
- పోరాటానికి నడుం బిగించిన రైతన్నలు

(వార్త 5వ పేజీలో)



# మక్కువ ప్రధాన రోడ్డు కుదింపులో మతలబు ఏమిటీ?



2వ పేజీలో

- ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థలం ఉండగా రోడ్డు ఎందుకు కుదిస్తున్నారు..?
- కోట్ల రూపాయలు విలువ చేసే ఆర్ అండ్ బి స్థలం వదిలి వేయడానికి గల అంతర్యమేమిటి..?

# అప్పన్న సేవలో నూతన ఈవో..

- నాదస్వరాలు, వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం
- భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం పై ఈఓ హామీ
- పారదర్శక పాలనతో సింహాద్రి అభివృద్ధికి చర్యలు



(సింహాచలం : మేజర్ న్యూస్)

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా జె. వెంకటరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ ఈఓగా విధులు నిర్వహించిన ఎన్. సుజాత నూతన ఈఓ అధికారికంగా బాధ్యతలను అప్పగించారు.బాధ్యతలు స్వీకరించే ముందు వెంకటరావు తన సతీమణితో కలిసి ఆలయానికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కుకున్నారు. అనంతరం గర్భాలయంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో నిర్వహించిన స్వాతి హోమంలో నూతన ఈఓ దంపతులు పాల్గొన్నారు. లోక కల్యాణం, క్షేత్రాభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన ఈ హోమంలో 92 మంది భక్త జంటలు పాల్గొని స్వామివారికి ఆహుతులు సమర్పించారు. హోమానంతరం పండితులు ఈఓ దంపతులకు ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాన్ని అందజేశారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస వాస్తవ్యులైన శ్రీ జె. వెంకటరావు గారు 1995 నుండి రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో సేవలందించారు. తహశీల్దార్, డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేసిన ఆయన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల కాకినాడ జిల్లాలో రెవెన్యూ అధికారిగా సమర్థవంతంగా విధులు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడంతో పాటు వసతి, ప్రసాద వితరణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేవస్థాన పవిత్రతను కాపాడుతూ పారదర్శక పాలనతో క్షేత్ర అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొని నూతన ఈఓ కి శుభాకాంక్షలు తెలిపారు.



### భక్తుల సౌకర్యాల్లో నాణ్యతే పై రాజీ లేదు..

### - ఈవో వెంకట్రావు

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానానికి వచ్చే ప్రతి భక్తుడికి మెరుగైన సౌకర్యాలు అందించడమే ఆలయ యంత్రాంగం ప్రధాన బాధ్యత అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు స్పష్టం చేశారు. నిత్య అన్నప్రసాద భవనం, ప్రసాద తయారీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆయన, ప్రసాదాల తయారీలో పరిశుభ్రత, నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతలో ఎలాంటి రాజీ సహించేది లేదని స్పష్టంగా హెచ్చరించారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు దేవస్థానానికి అతిథులని పేర్కొన్న ఈవో, వారితో మర్యాదగా వ్యవహరించి సేవాభావంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు.భక్తుల అభిప్రాయాలను నేరుగా తెలుసుకుని, అవసరమైన మార్పులు చేయడం ద్వారా ఆలయ సేవలను మరింత మెరుగుపరుస్తామని ఆయన తెలిపారు.

# వేగంగా నిర్మితమవుతున్న టిడిపి పార్టీ కార్యాలయం



**పద్మనాభం, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పద్మనాభం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణం ఊపు అందుకుంది. ఈ నిర్మాణం చేపడుతున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు కోరాడ రమణ తెలియజేశారు. ఆదివారం స్లాబ్ వేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ కార్యాలయం నిర్మాణానికి సహకరిస్తున్న టిడిపి నాయకులకు,కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కే దామోదర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఆవాల గంగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ కుచ్చర్లపాటి రామరాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల వెంకట సత్యనారాయణ, భీమిలి ఏఎంసీ డైరెక్టర్ కాళ్ళ శ్రీనివాసరావు, పద్మనాభం ఎంపీటీసీ కె లక్ష్మి ఎర్రి నాయుడు, సీనియర్ నాయకులు పుప్పాల రమణ, పిఎసిఎస్ చైర్మన్ మొకర అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ పాండ్రంగి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మక్కువ ప్రధాన రోడ్డు కుదింపులో మతలబు ఏమిటీ?

- ఇందుకు రోడ్లు భవనాల శాఖ అంగీకరిస్తుందా.?
- ప్రభుత్వ స్థలం ప్రైవేట్ వ్యక్తులకు దరా దత్తం చేయడం సమంజసమేనా.?
- ప్రభుత్వ స్థలం విడిచిపెట్టి, రోడ్డు వెడల్పు కుదించడంపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు టిడిపి వ్యతిరేక వర్గం సన్నాహాలు.?
- ఆక్రమణదారులపై మమకారమా.? మాపై ప్రతీకారమా.? అంటున్న తూర్పు వైపు రోడ్డు బాధితులు
- సరైన నిర్ణయం తీసుకొని రోడ్డు విస్తీర్ణ పనులు చేపట్టాలంటున్న మక్కువ ప్రజలు

**మక్కువ, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు నియోజకవర్గానికి ఆయువు పట్టైన మక్కువ మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు విస్తరణ పనులపై అడుగడుగునా ప్రశ్నలతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత కొన్నేళ్లుగా నిర్మాణానికి నోచుకోని మక్కువ ప్రధాన రోడ్డు విస్తరణ చేపట్టి రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం 2.65 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం మంత్రి గుమ్మడి సంధ్యారాణి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. తదుపరి విస్తరణ చేపట్టనున్న రోడ్డును మజ్జిగ గౌరమ్మ గుడి నుండి సువర్ణముఖి వంతెన వరకు మంత్రి స్వయంగా తమ కార్యకర్తలు అభిమానులతో నడిచి వెళ్లి పరిశీలించడం విశేషం.! ఇదిలా ఉండగా.. మంత్రి సంధ్యారాణి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మరుక్షణం నుండి మక్కువతో పాటు మండల ప్రజల నుండి భిన్నాభిప్రాయాలతో అనేక ప్రశ్నలు, విమర్శలు వినిపిస్తున్నాయి. 1974లో రోడ్లు భవనాల శాఖ సువర్ణముఖి నది వంతెన నుండి చెముడు రోడ్డు వరకు 105 అడుగుల భూమిని అప్పట్లో రైతులు నుండి కొనుగోలు చేసిందని పలువురు చెబుతున్నారు. తదుపరి కాలక్రమేనా స్థానిక వ్యాపారులు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు చేపట్టి షాపులు భవనాలు నిర్మించుకోవడం జరిగిందని పలువురు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా ఇదే రోడ్డు 100 అడుగుల మేరకు విస్తరించి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సుమారు ఏడు లక్షల రూపాయలు మంజూరైన సంగతి అందరికీ తెలిసిందే.! ఇందులో భాగంగా అప్పట్లో రోడ్డు విస్తరణకు సంబంధించి స్వయంగా రోడ్లు పవన శాఖ , రెవెన్యూ అధికారుల సహకారంతో మార్కింగ్ కూడా చేపట్టి సంగతిని పలువురు అధికార పార్టీకి చెందిన వారే గుర్తు చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో సక్రమంగా బిల్లులు అందక అప్పట్లో రోడ్డు పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. తదుపరి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం. సాలూరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన గుమ్మడి సంధ్యారాణి రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో మంత్రి సంధ్యారాణి తమ స్వంత మండలమైన మక్కువను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరచడం హర్షనీయమైన విషయమే. ఇందులో భాగంగా ఆమె చిరకాల వాంఛైన మక్కువ ప్రధాన రహదారి విస్తరణతో పాటు నిర్మాణానికి తమ సొంత శాఖ గిరిజన సంక్షేమ శాఖ నుండి 2.65 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సంగతి తెలిసిందే.! మంజూరైన నిధులతో ప్రధాన రోడ్డు విస్తరణ చేసి మక్కువను సుందరంగా తీర్చిదిద్దాలన్నది మంత్రి సంధ్యారాణి ప్రధాన ఆకాంక్ష అని ఆమె మాటల్లో స్పష్టమవుతుంది. అయితే గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతో రోడ్లు భవనాల శాఖ పనులు చేపట్టేందుకు మజ్జి గైరమ్మ గుడి నుండి సువర్ణముఖి వంతెన వరకు 100 అడుగుల రోడ్డు నిర్మించేందుకు అప్పట్లోనే ఇరువైపులా 50 అడుగులు వంతున మార్కింగ్ చేశారు. నాడు చేసిన మార్కింగ్లు ఇంకా స్పష్టంగా కనిపిస్తున్నాయని పలువురు చెబుతున్నారు. మజ్జి గైరమ్మ గుడి నుండి చెముడు రోడ్డు వరకు అక్కడక్కడ జిరాయితి స్థలాలలో నివాస గృహాలు ఉన్నా , అధిక మొత్తంలో ప్రభుత్వ స్థలాలే ఉన్నాయని పలువురు అంటున్నారు. ఇక చెముడు రోడ్డు నుండి సువర్ణముఖి వంతెన వరకు ఇరువైపులా 50 అడుగుల మేరకు రోడ్లు భవనాల శాఖకు చెందిన స్థలాలు ఉన్నట్టు కొందరు గుర్తు చేస్తున్నారు. 1974లో నే రోడ్లు భవనాల శాఖ భవిష్యత్తు రోడ్డు నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకొని రైతుల నుండి 105 అడుగుల భూమి అక్వైర్ చేయడం జరిగిందని పలువురు అంటున్నారు. ఈ నేపథ్యంలో నేడు రోడ్డు విస్తరణ పనులు భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాలంటూ మెజార్టీ వర్గీయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు భవనాల స్థలం ఉండగా , రోడ్డును వంతెన నుండి చెముడు రోడ్డు వరకు 100 అడుగుల నుండి 80 అడుగులకు కుదించడంపై పలువురు పలు రకాలుగా విమర్శలు గుప్పిస్తున్నారు.? రోడ్డుకి ఇరువైపులు రోడ్లు భవనాల స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన భవన, దుకాణదారులు మాత్రం 80 అడుగుల రోడ్డు సరిపోతుంది కదా.! అంటున్నప్పటికీ , మరి కొంతమంది దానికి విరుద్ధంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టిన వారిపై మమకారం చూపి , రోడ్డు విస్తరణ ఎందుకు కుదిస్తున్నారు.? కోట్ల రూపాయలు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణదారులకు వదిలి పెట్టడానికి గల ఆంతర్యం ఏమిటి.? ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేయడం ఎంతవరకు సమంజసమన్న విమర్శలు వినిపిస్తున్నాయి.? తమ శాఖ కొనుగోలు చేసిన స్థలాన్ని కుదించి రోడ్డు నిర్మాణం చేపడితే.? రోడ్లు భవనాల శాఖ అందుకు అంగీకరిస్తుందా.? అంటూ మరికొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. మక్కువ ప్రధాన రోడ్డు విస్తరణ పనుల్లో జరుగుతున్న తతంగంపై టిడిపి అధిష్టానానికి ఫిర్యాదు చేసేందుకు , టిడిపి వ్యతిరేక వర్గీయులు సన్నాహాలు చేస్తున్నట్టు తెలియ వచ్చింది. ఏది ఏమైనా మక్కువ ప్రధాన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కాకముందే భిన్నాభిప్రాయాలు, అనేక విమర్శలు చక్కెరలు కొడుతున్నాయి. వీటన్నిటిని అధిగమించి రోడ్డు నిర్మాణం పై తుది నిర్ణయం ప్రభుత్వం ఏ విధంగా తీసుకుంటుందో ఎదురుచూడాల్సి ఉంది. ఏది ఏమైనా మక్కువ ప్రధాన రహదారి విస్తరణ, నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన మంత్రి గుమ్మడి సంధ్యారాణికి పలువురు ప్రత్యేక అభినందనలు తెలియపరుస్తున్నారు.






# ఆర్థికాభివృద్ధికి 'మాస్టర్ ప్లాన్'

**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** సాగర సోయగాలు.. తూర్పు కనుమల అందాలతో ప్రపంచ పటంలో గుర్తింపు పొందిన విశాఖ ఆర్థికాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది. సిటీ ఆఫ్ డెస్టినీగా.. పర్యాటక రాజధానిగా గుర్తింపు పొందిన విశాఖను ఆర్థిక రాజధానిగా చేసేందుకు అడుగులు పడుతున్నాయి. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ(వీఎంఆర్‌డీఏ) బృహత్తర ప్రణాళిక ద్వారా విశాఖ ఆర్థిక వనరుల పరిపుష్టికి చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. వేగవంతమైన పట్టణీకరణతో పాటు ప్రభుత్వం అందిస్తున్న విధానపరమైన ప్రోత్సాహంతో భవిష్యత్తు బంగరుమయమయ్యేలా ఆర్థిక వెన్నుదన్నుకు బృహత్ ప్రణాళికలో ప్రత్యేక స్థానం కల్పిస్తోంది. అభ్యంతరాల నుంచి వచ్చిన మార్పుల్ని క్రోడీకరిస్తూ.. ప్రణాళిక సిద్ధమవుతోంది. జీడీపీ పెంచడంలో కీలక పాత్ర వహిస్తున్న రంగాల్ని ప్రోత్సహించేందుకు ఏ విధమైన చర్యలు చేపట్టాలన్న దానిపై సుదీర్ఘ కసరత్తు చేశారు. దీంతో పాటు మాస్టర్‌ప్లాన్ రహదారుల వెంబడి ప్రత్యేక అభివృద్ధి జోన్లు ఏర్పాటుకు మార్గం సుగమమవుతోంది.

### దేశ జీడీపీలో ముఖ్య పాత్ర పోషించేలా..

విశాఖపట్నంతో పాటు విజయనగరాన్ని సమగ్రాభివృద్ధి చేసేందుకు ఎంతో అవకాశం ఉంది. సువిశాల సాగరతీరం.. దేశంలో నాలుగో పెద్ద ఓడరేవు.. సహజ సిద్ధమైన ఫిషింగ్ హార్బర్.. అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు నిర్మాణ దశలో మరో ఎయిర్‌పోర్టు.. కీలక పారిశ్రామిక సంస్థలు.. మెడ్‌టెక్ జోన్, ఫార్మాసిటీ, సెజ్‌లు, వేలాది ప్రైవేట్ పరిశ్రమలు.. ప్రధాన ఐటీ సంస్థలు.. ఇలా చెప్పుకుంటూ పోతే.. ఎకనమిక్ సెక్టార్‌కు సంబంధించి.. దేశానికి కీలకమైన అవకాశాలన్నీ వీఎంఆర్‌డీఏ సొంతం చేసుకుంది. అందుకే.. 2041 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థతో పాటు దేశ జీడీపీలో ముఖ్య పాత్ర పోషించే దిశగా మాస్టర్‌ప్లాన్ సిద్ధమవుతోంది. వాస్తవానికి వైసీపీ హయాంలో మాస్టర్ ప్లాన్‌కు రూపకల్పన చేసినప్పటికీ.. కూటమి ప్రభుత్వం వాటిపై అనేక ఆరోపణలు చేసింది. దీంతో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఇందులో వచ్చిన అభ్యంతరాలపై ఇప్పటికే దృష్టి పెట్టింది. ఒకవైపు నగరాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఆర్థిక వనరుల సృష్టి విషయంలో కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. వీటిని అందరికీ ఆమోదయోగ్యంగా పరిష్కరించిన వీఎంఆర్‌డీఏ అధికారులు.. సమగ్ర మాస్టర్‌ప్లాన్‌ని అప్‌లోడ్ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

### పారిశ్రామిక ప్రగతి పరుగులు...

వీఎంఆర్‌డీఏ పరిధిలో స్టీల్‌ప్లాంట్, విశాఖ పోర్టుట్రస్టు, హిందూస్థాన్ షిప్‌యార్డు, హెచ్‌పీసీఎల్, బీహెచ్‌ఈఎల్, విశాఖ ఉక్కు కర్మాగారం, ఎన్‌టీపీసీ ప్రధాన పరిశ్రమలుగా తయారీ రంగంలో కీలకమైన వృద్ధి సాధిస్తూ.. విశాఖ ఆర్థికాభివృద్ధిలో ముఖ్యభూమిక పోషిస్తున్నాయి. వీటికి అనుబంధంగా విశాఖపట్నం--చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, పెట్రోలియం కెమికల్ అండ్ పెట్రోకెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్, సాగరమాల వంటి కీలక ప్రాజెక్టులు తయారీ రంగంలో ఉపాధి కల్పన జరుగుతోంది. వీటి విస్తరణతో పాటు అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో పారిశ్రామిక రంగం పరుగులు పెట్టనుంది. పారిశ్రామిక రంగంలో రాష్ట్ర జీడీపీకి 22 శాతం వీఎంఆర్‌డీఏ అందిస్తోంది. దీని పరిధిలో మొత్తం 7,316 మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు, 23 పారిశ్రామిక పార్కులు, 15 సెజ్‌లుండగా.. 2.3 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. వీఎంఆర్‌డీఏ పరిధిలో ఏపీఐఐసీకి 26,615 ఎకరాల భూమి ఉండగా.. ఇందులో 38 శాతం భూమి ఇంకా కేటాయింపులు చేయలేదు. కొత్త పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో క్లియరెన్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తుండటంతో.. ప్రపంచ స్థాయి పరిశ్రమల్ని ఆకట్టుకునేందుకు అవకాశాలున్నాయి.

### 60 ఎకరాల్లో మల్టీమోడల్ లాజిస్టిక్ హబ్..

రాష్ట్రంలో లాజిస్టిక్ హబ్ ఉన్న ఏకైక ప్రాంతంగా.. అంతర్జాతీయ అనుసంధానంతో పారిశ్రామిక పట్టణంగా విశాఖపట్నం అభివృద్ధి చెందింది. రవాణా, లాజిస్టిక్స్ రంగాలు కూడా ఆర్థిక అభివృద్ధికి ఊతమిస్తుండగా.. ఊపందుకుంటున్న రియల్ రంగం కూడా ప్రధాన పాత్ర పోషిస్తోంది. కంటైనర్ ఫ్రైట్ స్టేషన్‌తో పాటు ఇన్ లాండ్ కంటైనర్ డిపోల్ని కలిగి ఉండటం.. ఇవి పోర్టుకు, రైల్వే స్టేషన్‌కు అతి సమీపంలో ఉండటం వల్ల.. చాలా ఉపయుక్తంగా మారింది. దీనికి తోడు.. విశాఖ పోర్టు ట్రస్టు.. ఎన్‌హెచ్--16ని సమీపంలో ఉన్న 60 ఎకరాల్లో మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్ అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. దీని ద్వారా భవిష్యత్తులో లాజిస్టిక్ రంగం వీఎంఆర్‌డీఏదే అవుతుందని అంచనా వేస్తున్నారు.

### వ్యవసాయ ప్రగతిపైనా ప్రత్యేక దృష్టి..

ప్రాథమిక రంగమైన వ్యవసాయం పరంగా... రాష్ట్ర జీడీపీలో 23.1 శాతం వాటా ఉండగా.. ఇందులో వీఎంఆర్‌డీఏ పరిధి నుంచి 8.1 శాతం అందిస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం వీఎంఆర్‌డీఏలోని 35 మండలాలకు చెందిన దాదాపు 41 శాతం మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడుతున్నట్లు తేలింది. వ్యవసాయ రంగం వృద్ధి చెందితేనే ఆర్థిక పురోభివృద్ధి సాధించగలమన్న నమ్మకాన్ని పెట్టుకున్న వీఎంఆర్‌డీఏ.. వ్యవసాయ భూముల్ని పరిరక్షించి ప్రోత్సహించేందుకు కృషి చేయాలని సంకల్పించింది.

### ఖనిజాలు.. విభిన్న వనరులు...

తూర్పు కనుమలు వీఎంఆర్‌డీఏకు వరం. అరుదైన ఖనిజ సంపద ఈ కనుమల సొంతం. మాంగనీస్, గ్రాఫైట్, బాక్సై ?సట్, క్రోమైట్, ఐరన్, కాపర్‌లెడ్ జింక్, అపాటిట్, మైకా, రంగురాళ్లు, గ్రానైట్ మొదలైన ఖనిజాలు ఇక్కడ లభిస్తున్నాయి. ఇవి కూడా.. ఆర్థిక పరిపుష్టికి ప్రధాన వనరులుగా మారనున్నాయి.

### విశాఖపట్నం జిల్లాలో లభించే ఖనిజాలు..

– అపాటిట్, లేటరైట్, బాక్సై సట్, హెవీ మినరల్‌బీచ్ శాండ్, సెమీ స్టోన్స్, క్లేస్, కలర్ గ్రానైట్, రోడ్, మెటల్ బిల్డింగ్ స్టోన్స్, గ్రావెల్ మొదలైనవి..

### విజయనగరం జిల్లాలో లభించే ఖనిజాలు.

– మాంగనీస్, లైమ్, కంకర, క్వార్ట్‌జిజ, మౌల్డింగ్ శాండ్, రోడ్ మెటల్, బిల్డింగ్ మెటల్ స్టోన్, కలర్ గ్రానైట్, గ్రావెల్, ఎర్త్ మొదలైనవి...

### పర్యాటకం.. ఐటీ రంగాలూ...

సహజసిద్ధమైన అందాలతో పర్యావరణ పరంగా, సాంస్కృతిక పరంగా విభిన్న రకాల పర్యాటక ప్రాంతాలు వీఎంఆర్‌డీఏ ఆర్థికాభివృద్ధిలో కీలకం కానున్నాయి. రిసార్టులు, బీచ్ ఫ్రంట్, టెంపుల్ టూరిజం, కల్చర్ టూరిజం, హిల్ స్టేషన్లు, ప్రకృతి, ఎన్విరాన్‌మెంటల్ టూరిజం, అడ్వంచెర్ టూరిజం పేరుతో అభివృద్ధి చేసేందుకు పుష్కలమైన అవకాశాలున్నాయి. జీడీపీ వృద్ధిలో టూరిజం ప్రధానంగా మారనుంది. అదేవిధంగా భవిష్యత్తు ఐటీ హబ్‌గా విశాఖ ప్రపంచపటంలో సుస్థిర స్థానం సంపాదించుకునేందుకు బోలెడు అవకాశాలున్నాయి. రుషికొండ ఐటీ హిల్స్ కొత్త పరిశ్రమల్ని ఆహ్వానిస్తున్నాయి. సెకండరీ సెక్టార్‌గా పిలిచే ఐటీ రంగం నుంచి జీడీపీలో వీఎంఆర్‌డీఏ 15 శాతం భాగస్వామ్యాన్ని అందిస్తోంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆర్థిక వ్యవస్థ ఊపందుకునే అవకాశం ఉంది. ఇప్పటికే పలు పరిశ్రమలకు భూమి కేటాయించడం, సెజ్ ఐటీ స్థాపన పరిశ్రమల పెరుగుదలకు దోహదపడుతోంది. ముఖ్యంగా దిగ్గజ సంస్థలు విశాఖలో శాఖలు విస్తరించేందుకు అడుగులు వేస్తుండటం శుభపరిణామం.

### కొత్త రహదారులు : 3664.43కిమీ..

పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో రహదారుల అభివద్ధికి వీఎంఆర్‌డీఏ పెద్దపీట వేసింది. విశాఖ జిల్లా పరిధిలో మొత్తం 3664.43 కిమీ మేర కొత్త రోడ్లు వేయాలని, ఇందుకు సుమారు 11,730 హెక్టార్ల భూమి అవసరం ఉన్నట్లు ప్లాన్‌లో పొందుపరిచారు. అయితే.. వచ్చిన అభ్యంతరాల్లో సింహభాగం రోడ్లపైనే రావడంతో కొన్ని రోడ్లని ప్లాన్ నుంచి తొలగించగా, మరికొన్నింటి వెడల్పుని తగ్గించాలని భావిస్తున్నారు. విశాఖపట్నం, విజయనగరం సరిహద్దుల్లోనూ విశాఖ శివారులోని రహదారులకు ప్రథమ ప్రాధాన్యమిస్తున్నట్లు వీఎంఆర్‌డీఏ అధికారులు తెలిపారు. ఇప్పటికే పలు రోడ్ల అభివృద్ధికి టెండర్లు సైతం ఆహ్వానించారు. రోడ్ల అభివృద్ధితో పాటు ఈ రహదారుల వెంబడి పారిశ్రామిక కారిడార్లుని అభివృద్ధి చేయనున్నట్లు తెలుస్తోంది.

# భోగాపురం ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయండి

## ● జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** భోగాపురం అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ కు ప్రతిపాదించిన అనుసంధాన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. ఆదివారం ఆయన జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పీవీ సత్యనారాయణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ ఏ. ప్రభాకర రావు, ఇతర ఇంజనీరింగ్ అధికారులతో కలిసి భోగాపురం ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ రోడ్ల పనులను పరిశీలించారు. కమిషనర్ ముందుగా వేపగుంట నుండి జుత్తాడ వరకు 6.15 కిలోమీటర్ల రోడ్డును పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ రోడ్డులో వివిధ విభాగాల తో కూడిన పలు పనులు పెండింగులో ఉన్నాయని కమిషనర్ కు అధికారులు వివరించగా .., సంబంధిత విభాగాలైన వి.ఎం.ఆర్.డి.ఏ ,ఫారెస్ట్, డిఫెన్స్, ఈపీడీసీఎల్ విభాగాధికారులతో ఫోన్ ద్వారా కమిషనర్ సంప్రదించి త్వరితగతిన సంబంధిత సమస్యలను పూర్తి చేయాలని వారికి తెలిపారు. అనంతరం వేపగుంట నుండి పినగాడి వరకు 3.92 కిలోమీటర్ల రోడ్డు పనులను పరిశీలించారు. ఆ రోడ్డులో ఎటువంటి సమస్యలు లేనందున త్వరితగతిన పనులకు సంబంధించిన కార్యాచరణ వెంటనే చేపట్టాలని ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణ రాజుకు, చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్ రావుకు కమిషనర్ ఆదేశించారు. ప్రజలు, వాహనాల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉండేందుకుగాను భోగాపురం అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ కు వేపగుంట నుండి జుత్తాడ, వేపగుంట నుండి పినగాడి వరకు అనుసంధాన రోడ్ల నిర్మాణ పనులను ప్రతిపాదించడం జరిగిందని, రోడ్ల పనులలో ఆలస్యం వహించకుండా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని , ఆ దిశగా రోడ్ల పనుల్లో సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత విభాగాల అధికారులతో సంప్రదింపులు జరిపి వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీరు కే శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో నేడు పీజీఆర్‌ఎస్, రెవెన్యూ క్లినిక్

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతాయని, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. అలాగే 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలు, Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# నేడు జివిఎంసిలో పీజీఆర్‌ఎస్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయ ంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ , ఈస్ట్, వెస్ట్, సౌత్ ,నార్త్, పెందుర్తి ,గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్టు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చుని తెలియచేశారు.




## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పి జి ఆర్ ఎస్) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంతో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాలలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు.(మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**నక్కపల్లి, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** నక్కపల్లి జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందారు. డీఎల్ పురం గ్రామానికి చెందిన దంపతులు కె.అప్పలనాయుడు, నాగమణి ఎస్ రాయవరం మండలం పెట్టుగోడపల్లి ఫంక్షన్కు వెళ్లి తిరిగి వస్తుండగా వెనకనుంచి లారీ ఢీకొంది. కిందపడిన ఆమె తలపై నుంచి లారీ వెళ్లడంతో తల నుజ్జునుజ్జయింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. మృత్తిరాలు డి.ఎల్.పురం గ్రామానికి చెండినా నాగలక్ష్మి.అంబేద్కర్ హై స్కూల్ సమీపంలో, నక్కపల్లి జాతీయ రహదారిపై ప్రాణాంతక రోడ్డు ప్రమాదం జరిగింది. తుని వైపు వెళ్తున్న ఒక లారీ వీరు ప్రాయనిస్తున్నా ద్విచక్ర వాహా నాని డీ కొట్టింది . నాగలక్ష్మి డి.ఎల్.పురం స్కూల్ లో మి డి మిల్లు లో వర్కర్ గా పనిచెస్తుండి.వీరు ఇద్దరు పిల్లలు,వీరు 7 వ,10 వ తరగతి చదువుతున్నా రు.మృతదేహాన్ని నక్కపల్లి సిహెచ్‌సి మార్చ్యూరీ కి పోస్తుమార్తం నిమిత్తం తరలిం చారు. నక్కపల్లి సిఐ మురళి గారి అద్వర్యం లో, ఎస్సై సాహిబా అంజుమ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గత వైసిపి ప్రభుత్వం లో అన్నీ కల్తీయే

### – ఆఖరికి శ్రీవారి లడ్డు కూడా కల్తీయే

### – వైఎస్ఆర్సిపి పై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి . ప్రతినిధి, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వం లో అన్నీ కల్తీయే ఆఖరికి శ్రీవారి లడ్డు కూడా కల్తీయే, వైఎస్ఆర్సిపి పై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే కొణతాల. అనకాపల్లి నియోజకవర్గంలో ఆదివారం పలు ప్రారంభోత్సవం సభలలో గత వైసిపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు . కల్తీ నెయ్యితో దేవుడు ప్రసాదం చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని అన్నారు.

## ఎంపీ నిధులతో ఆర్వో వాటర్ ప్లాంట్ల ప్రారంభం



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పన ధ్యేయంగా పనిచేస్తానని ఎంపీ సీఎం రమేష్ అన్నారు. ఆదివారం ఎంపీ లాండ్స్ నిధులతోసోమవారం,పరవాడపాలెం గ్రామాల్లో ఎం.పీ నిధులతో రెండు ఆర్ ఓ వాటర్ ప్లాంట్లును ఎం.పీ సీఎం రమేష్ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా అభివృద్ధి పనులకు తొలి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు జిల్లాలో అవసరమైనన్ని వాటర్ ప్లాంట్లు మంజూరు చేయడానికి సిద్ధం తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు.రైల్వే స్టాండింగ్ కమిటీ హోదాతో జిల్లాకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రానున్న రెండేళ్లలో జిల్లా పరిధిలో ఉన్న రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయించను న్నానని అన్నారు.జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం,కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధిలోను దూసుకువెళ్తుంద నీ అన్నారు.సోమవారం గ్రామానికి పందు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలకు కోరగా వారికి 30 లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తారని వరాల జల్లు కురిపించారు. అనంతరం ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా రాష్ట్రంలోనే ముందుండే జిల్లా అవుతుంది అని అన్నారు. గ్రామస్తులు మరియు గొంతెన శ్రీనివాస్ గారి అభ్యర్థన మేరకు గ్రామ అభివృద్ధి కోసం కళ్యాణ మండపం సహా ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు దాదాపు రూ.30 లక్షల వరకు శ్రీ వాణి ట్రస్ట్ మరియు సి ఎస్ ఆర్ నిధులు లేకపోతే సొంత నిధులు అయిన సరే పూర్తి స్థాయిలో మంజూరు చేసేందుకు అన్ని విధాలుగా చొరవ చూపిస్తామని ఈ సందర్భంగా ఎం.పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపూడి పరమేశ్వర రావు ,కోట్ని బాలాజీ ,బీజేపీ నాయకులు పొన్నగంటి అప్పారావు, సోమవారం గ్రామ సర్పంచ్ గొంతెన నాగరత్నం మరియు కూటమి నాయకులు మరియు భారీ ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానసిక స్థితి సక్రమంగా లేకపోవడంతో పసికందును నదిలో జారవిడుచుకున్న తల్లి



**చోడవరం (రావికమతం), ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మానసిక స్థితి సక్రమంగా లేకపోవడంతో తన 42 రోజుల పసిబిడ్డను తల్లి జారవిడుచుకుందున్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జోగారావు తెలిపారు. మునగపాక మండలం, నరేంద్రపురం గ్రామానికి చెందిన బూరపు సత్యవతి కూతురు లీలాకి బంటు శివ తో 2025 మార్చి లో వివాహం కాగాడిసెంబర్ 28న బిడ్డకు జన్మనిచ్చింది ప్రసవం తర్వాత లీల ప్రవర్తనలో మార్పు వచ్చిందని ఫిర్యాదులు తల్లి పేర్కొందని ఎస్ఐ చెప్పారు అనా రోగ్య పరిస్థితి దృష్ట్యా చోడవరం కోట వీధిలో ప్రస్తుతం భార్యాభర్తలు పాటు ఆమె,తల్లి, అత్త కూడా ఉంటున్నారు. ఈ నెల 7 న లీల భర్త తన సొంత గ్రామానికి వెళ్లగా అదే రోజు రాత్రి తన 42 రోజుల బిడ్డను తీసుకుని తన కుమార్తె ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయినట్లు గుర్తించమని తల్లి సత్యవతి ఫిర్యాదులో వివరించారు . ఆదివారం ఉదయం7 గంటలకు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ దగ్గర ఉన్నానని లీల భర్తకు చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. శివ అక్కడకి వెళ్లి బాబు గురించి అడగగా బ్రిడ్జి దగ్గర బాబు తన చేతుల నుండి జారి నీటిలో పడిపోయాడని ఎంత వెతికిన బిడ్డ కనిపించలేదన్న. ఫిర్యాదు మేరకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు గోవాడ ఏటిలో జల్లులు పడుతున్నాయి. ఆదివారం రాత్రి కూడా బాబు ఆచూకీ దొరకలేదని

## గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం మానాలని ప్రజలకు అవగాహన సదస్సు



**పరవాడ, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం, నిల్వ చేయడం, విక్రయం చేయడం వంటివి నేరమని సీఐ మల్లికార్జునరావు అన్నారు .ఆదివారం రాత్రి మండలంలో గల మంత్రి పాలెం జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో పరవాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరవాడ సీఐ ఆర్. మల్లికార్జున రావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులను సమావేశపరిచి, గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం, నిల్వ, రవాణా మరియు అక్రమ విక్రయాలు పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. గంజాయి వాడకం లేదా సరఫరా విషయంలో చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే సంబంధిత వ్యక్తులపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులు లేదా అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై సమాచారం ఉన్న వెంటనే పోలీసు శాఖకు తెలియపరచాలని ప్రజలను కోరారు.అలాగే కాలనీలో ఇళ్లను అద్దెకు ఎవరికీ పడితే వారికి ఇస్తున్నట్లు, అటువంటి అద్దెదారులు కొన్ని అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇల్లు అద్దెకు ఇచ్చే సమయంలో జాగ్రత్త వహించాలని, అద్దెకు తీసుకునే వారి వివరాలను ముందుగా పూర్తిగా తెలుసుకున్న తర్వాతే ఇల్లు ఇవ్వాలని సూచించారు. ఒకవేళ అద్దెదారులు ఏవైనా అక్రమ చర్యలకు పాల్పడితే, దానికి ఇంటి యజమానులు కూడా బాధ్యత వహించాల్సిన పరిస్థితి రావచ్చని అవగాహన కల్పించారు.అలాగే యువత ముఖ్యంగా ఆన్లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడుతున్నట్లు గమనిస్తున్నామని, అది ఆర్థికంగా మరియు సామాజికంగా తీవ్ర నష్టాలకు దారితీస్తుందని వివరించారు. ఆన్లైన్ బెట్టింగ్‌కు దూరంగా ఉండాలని సూచించడంతో పాటు, ఆన్లైన్‌లో సులభంగా లోన్లు ఇస్తామని ఆఫర్లు ఇస్తూ సరైన వివరాలు లేని సంస్థల ద్వారా లోన్లు తీసుకుంటే తరువాత వేధింపులు, బెదిరింపులు ఎదురయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు. అందువల్ల గుర్తింపు లేని ఆన్లైన్ లోన్ యాప్‌లు, సంస్థల విషయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని పరవాడ సీఐ ఆర్. మల్లికార్జున రావు సూచించారు.

# సూర్య విజయనగరం

# రైతుల గళం.. వ్యతిరేక నినాదం

## భోగాపురం భూ సమీకరణ వ్యతిరేక పవనాలు.. పోరాటానికి నడుం బిగించిన రైతన్నలు



**భోగాపురం, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ :** భోగాపురం మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా ఐటీ పార్కులు ఏర్పాటు చేస్తామంటూ రెవెన్యూ అధికారులతో కలిసి భూములను సర్వే చేయడంపై ఒక్కసారిగా వారికి నిరసనగలం వినిపించారు. మాభూమి మా హక్కు, ఎన్ని కంపెనీలు వచ్చినా మా భూములను ఇచ్చే ప్రసక్తే లేదంటూ నినాదాలు చేశారు. పూర్వీకుల నుండి వస్తున్న సంపదను హరించేందుకు కంపెనీల పేరుతో మా భూములను హరించే చర్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రాణాలైనా ఇస్తాము గానీ మా భూములను ఇచ్చేదే లేదంటూ మహిళా రైతులు సైతం ఆవేదనను వ్యక్తం చేశారు. పౌరుషానికి పెట్టింది పేరుగా భోగాపురమని అలాంటి తమ ప్రాంతంలో ప్రభుత్వం చేపట్టబోయే ఎలాంటి దుశ్చర్యాన్నైనా తిప్పికొడతామంటూ ఆగ్రహ జ్వాలలు కట్టలు తెంచుకున్నాయి. విమానాశ్రయానికి ఇప్పటికే తమ భూములైన 900 ఎకరాలను ఇచ్చి బ్రతుకులు కోల్పోయామని, ఇప్పుడు మరల ఉన్న భూములను సైతం లాక్కునే ప్రయత్నం చేస్తే ఎంతటికైనా తెగిస్తామంటూ వారంతా హెచ్చరికలు జారీ చేశారు. భూ సమీకరణ వ్యతిరేక వేదిక ద్వారా తమ ఆవేదనను తెలియజేస్తున్నామని, తక్షణమే ప్రభుత్వ నిర్ణయం రైతులను వెన్ను తట్టేలా ఉండాలే తప్ప అన్యాయం చేసే రాచరికమైన పాలన చేయొద్దంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోంది

## విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీను



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రజల మనస్సు తిప్పేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని జెడ్పీ చైర్మన్, ఉమ్మడి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తీవ్రంగా విమర్శించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెయ్యిలో జంతు అవశేషాలు లేవని సుప్రీం కోర్టు లో సీబీఐ టీమ్ చార్జ్‌షీట్, ఎన్‌డీఆర్ఐ, ఎన్‌డీటీబీ నివేదికలు నిరూపించాయని తెలిపారు. కానీ కూటమి నేతలు ఇంకా తప్పుబట్టుతూ శ్రీవారి భక్తుల మనసులతో రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. కల్తీ నెయ్యి వ్యవహారం లో కూటమి పెద్దలు తమ తప్పును కప్పుకోవడానికి అగ్రజులు ఒకే వేదికపై వచ్చి అసత్యాలు వ్యాప్తి చేశారని, దానిని పచ్చ మీడియా ప్రచారం చేసిందని విమర్శించారు. ఏకసభ్య కమిషన్‌తో కొత్త నాటకం ఆరంభించారని, పవన్ కల్యాణ్ అయోధ్య లడ్డుపై కూడా తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆక్షేపించారు. కల్తీ నెయ్యిపై ప్రశ్నలు చేస్తే దాడులు, ఇళ్లపై పెట్రోల్ బాంబులు వేయించడం కూటమి కుట్రలేనని చెప్పారు. కూటమి నేతలు లెంపలు వేసుకుని శ్రీవారికి క్షమాపణ చెప్పాలని కోరారు. కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి గాలికొదిలేశారని, రూ.3 లక్షల కోట్ల అప్పులు చేసి ఎక్కడ దాచారో చెప్పాలని డిమాండ్ చేశారు. పింఛనలు, రైతు బీమా, నిరుద్యోగ భృతి అడిగినా 'నెయ్యి వ్యవహారం తేలే వరకు' అని ఆలస్యం చేస్తూ రోజూ డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. పీపీపీ విధానంతో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నాశనం చేశారని, మంత్రి కొండపల్లికి మెడికల్ కాలేజీ పీపీపీ, ఎయిర్‌పోర్ట్ పీపీపీ కి తేడా తెలియదని వ్యంగ్యపరుస్తూ, వైద్యం, ఆరోగ్యశ్రీను నిర్వీర్యం చేశారని తిట్టారు. వైసీపీ పాలన లో రిషికొండ, శ్రీనగర్‌లో శ్రీవారి ఆలయాలు నిర్మించామని, కూటమి ప్రభుత్వం ప్రభుత్వ భూములను తమ వాళ్లకు చౌకగా కట్టబెట్టడం తప్ప రెండేళ్లలో రాష్ట్రానికి ఏమీ చేయలేదని ఆరోపించారు.

# ప్రజా దర్బార్‌కి వినతులు వెల్లువ



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగరపంచాయతీ టిడిపి కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మెన్ బంగార్రాజుకి ప్రజలు వివిధ సమస్యలపై వినతులు అందించారు. భూ సమస్యలు, సీసీ రహదారులు, డ్రెయినేజీలు, వంతెనలు నిర్మాణం చేయాలని వినతులు అందించారు. సిఎం సహాయనిధి కోసం కొంతమంది దరఖాస్తులు అందించారు. బంగార్రాజు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఆదేశాలమేరకు ప్రజాదర్బార్ నిర్వహించినట్లు చెప్పారు. అధికారులతో మాట్లాడి ప్రజలు అందించిన వినతులను పరిష్కారమయ్యేవిధంగా చర్యలు చేపడతామని చెప్పారు. సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విశాఖ నార్త్ నియోజకవర్గం టిడిపి పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి గేదెల రాజారావు, టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి తాడ్డి సత్యనారాయణ, కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీవారు నీచమైన రాజకీయాలు మానుకోవాలి



**రామభద్రపురం, ఫిబ్రవరి 8.(.మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్ పార్టీ నాయకులు నీచమైన రాజకీయాలు మానుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కరణం విజయ భాస్కర్ తెలిపారు. మండల పరిధిలోని ఇట్లామామిడిపల్లి గ్రామంలో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పినప్పుడు వారిలో మార్పుగానీ, పశ్చాతాపంగానీ లేదన్నారు. తిరుమల తిరుపతి లడ్డూ కల్తీ విషయంలో అడ్డంగా బుక్కయినప్పటికీ వితండవాదం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హిందువుల వ ఎనోభావాలను తీవ్రంగా గాయపరిచిన వైసీపీవారు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడడంలో కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతు తెలిపారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు లెంక చిట్టిరాజు, బెల్లాన నర్సింగ్, పువ్వల మహేష్ పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో శరవేగంగా తాగునీటి పైపులైన్ పనులు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** మండలంలోని చౌడువాడ పంచాయతీలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగిపోతూనే ఉన్నాయి. పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి పరిసర ప్రాంతాలకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పాటు ఆ ప్రాంతానికి వీధి కులాయిలు కూడా నోచుకోకపోవడంతో తాగునీటి సమస్యను నివారించేందుకు వైసీపీ నాయకుడు మొంగం నాగబాబు సూచన మేరకు పంచాయతీ సర్పంచ్ కొయ్య సన్యాసమ్మ పంచాయతీ నిధులతో పంచాయతీ నిధులతో తాగునీటి పైపులైను పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. కృష్ణాపురం ఆంజనేయ స్వామి గుడి నుంచి మొంగం రాజు గృహాల వరకు ఈ పైపులైను పనులు శరవేగంగా పూర్తి చేసి తాగునీటి సమస్యను నివారించేందుకే పంచాయతీ నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచు సన్యాసమ్మ, మాజీ సర్పంచ్ కొయ్య ఎల్లన్న రెడ్డి పేర్కొన్నారు.

## పార్టీ బలోపేతానికి కమిటీలు బాధ్యతగా ఉండాలి "బొత్స అనూష"



**గుర్ల, ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :** పార్టీ బలోపాతానికి కమిటీలు కృషి ఎంతో అవసరమని బొత్స అనూష పేర్కొన్నారు. ఆదివారం దమర సింగి గ్రామంలో గ్రామ కమిటీ నియామకంలో ఆమె పాల్గొని కార్యకర్తలకు సూచనలు చేశారు, ఈ సందర్భంగా ఆమెకు గ్రామ ప్రజలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిటీలు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పార్టీ బలం పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ప్రజల్లో వివరిస్తూ పార్టీ బలాన్ని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంల పార్టీ నేతలు జడ్పిటిసి సీర.అప్పలనాయుడు, డివిజన్ ఇంచార్జ్ బెల్లాన బంగారీ నాయుడు క్లస్టర్ ఇంచార్జ్‌లు జమ్ము స్వామి నాయుడు, కెంగువ మధుసూదన్ రావు, బొల్ల మణి, కెల్ల సూర్యనారాయణ, శ్రీను బాబు తదితరు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## శ్రీ నీలమాంబ అమ్మవారి అన్నదానానికి వాసుపల్లి 10,000/-లు విరాళం

**పండుగ మహోత్సవానికి ఆహ్వానించిన కమిటీ సభ్యులు..**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** దక్షిణ నియోజకవర్గంలో 36వ వార్డు రంగిరీజు వీధిలో జరగనున్న శ్రీ నీలమాంబ అమ్మవారి 44వ పరస మహోత్సవానికి హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ కి కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆసిల్ మెట్ట కార్యాలయంలో ఆదివారం మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకట్రావు ఆధ్వర్యంలో శ్రీ నీలమాంబ సేవా సమాజం సభ్యులు దానేష్ తదితరులు వాసుపల్లి నీ కలిశారు. ఈ మేరకు వాసుపల్లి సొంత నిధులతో 15వ తేదీ ఆదివారం జరగనున్న అన్న సమారాధనకు 10,000 /- విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగా ఉత్సవం అత్యంత విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు.

## శ్రీ అనంత పద్మనాభస్వామి దేవాలయానికి 2 లక్షలు విరాళం

**- తెప్పోత్సవం కి అవసరమైన తెప్ప తయారీకి విరాళం**



**పద్మనాభం, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం లో కొలువైయున్న శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి కల్యాణోత్సవాలు ఈ నెల 9 నుంచి ప్రారంభం అవుతున్న సందర్భంగా దేవస్థానంలో జరిగే అతి ముఖ్యమైన ఘట్టం స్వామివారి తెప్పోత్సవం దీనికి అవసరమైన తెప్పను తయారుచేయడానికి ఖర్చు అయ్యే ఖర్చు నిమిత్తం సుమారు రెండు లక్షల రూపాయలు ను విశాఖపట్నం జిల్లా ఆదర్శనగర్ కి చెందిన నింగబోతు సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం అతను భార్య పైడితల్లి కుమారులు భాస్కర్ జనార్ధన్ రఘు శ్రీను హరి మరియు కుమార్తె సరోజినీ ఈ విరాళాన్ని స్వామివారికి స్థానిక ఎంపీపీ రాంబాబు చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది. ఆలయ కమిటీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఏపీపీఆర్ మినిస్టీస్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** ఎపి పి ఆర్ మినిస్టరియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికల అధికారి మరియు , విజయనగరం జిల్లా ప్రెసిడెంట్ సి హెచ్ మురళి ఆదివారం ప్రకటించారు. ఉమ్మడి విశాఖ జిల్లా ప్రెసిడెంట్ గా ఎస్. సత్తిబాబు, సూపరింటెండెంట్, పి ఐ యు డివిజన్ విశాఖపట్నం, ప్రధాన కార్యదర్శి గా నక్కపల్లి మండల పరిషత్ పర్యవేక్షకులు డి. వి. సీతారామరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎల్ పూర్ణయ్య పరిపాలన్నాధికారి, పెదబయలు, ఉపాధ్యక్షులు గా ఆర్ వి నాగరాజు జూనియర్ అసిస్టెంట్, జడ్పీ విశాఖపట్నం, డి వి ఎస్ గౌరీపతి రావు సీనియర్ అసిస్టెంట్, పి ఆర్ ఐ సబ్ డివిజన్, చోడవరం, పి శ్రీనివాసు సీనియర్ అసిస్టెంట్, ఎంపిపి రోలుగుంట, జాయింట్ సెక్రటరీలు గా పి. రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్, జడ్పీ విశాఖపట్నం, ఎం వి హెచ్ ఆర్ స్వామి పరిపాలనధికారి ఎంపిపి రావికమతం వై. రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్, ఎంపిపి నర్సీపట్నం ఆర్గనైసింగ్ సెక్రటరీలుగా, గి. సుధారాణి, సీనియర్ అసిస్టెంట్, పి ఐ యు సబ్ డివిజన్, కె. కోటపాడు, డి వి రమణారాజు పరిపాలనాధికారి, ఎంపీ పి, రాంబిల్లీ, ఎస్ రవికుమార్, జనియర్ అసిస్టెంట్, ఎంపిపి భీమునిపట్నం, జెసిఐగా బి వి ఎస్ ఫణికుమార్, జూనియర్ అసిస్టెంట్, జడ్పి ఉన్నత పాఠశాల దేశపాత్రునిపాలెం ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా జి. గంగాధర్ జూనియర్ అసిస్టెంట్, జడ్పి ఉన్నత పాఠళాశాల, కొత్తకోట, ఎస్. త్రినాద్, పరిపాలనాధికారి, ఎంపిపి సబ్బవరం,సి హెచ్ సింహాచలం, టైపిస్ట్ అసిస్టెంట్, ఎంపిపి, వి. మాడుగుల, జి ఎల్ నర్సింహారావు, జూనియర్ అసిస్టెంట్, ఆర్డబ్ల్యూ ఎస్ డివిజన్, అనకాపల్లి మరియు ట్రెజరర్ గా బి. అర్చన ఎన్నికయ్యారు.

# నన్ను నియంత్రించే వాడే లేడు

- **కమిషనర్కు సవాలు విసురుతున్న జోన్8 టిపివో**
- **అందరి అవినీతి చిట్టా నా దగ్గర ఉంది**
- **నా ధోరణి మార్చుకోను నన్ను ఎవడు ఏమి చేయలేడు**
- **జోన్లో చక్రం తిప్పుతున్న టిపిఓ**

**గోపాలపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మహానగర పురపాలక సంస్థ జోనల్ కార్యాలయం 8 టౌన్ ప్లానింగ్ విభాగంలో అడ్డు అదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి అక్రమ నిర్మాణ సంఖ్య రోజుకి పుట్టగొడుగులులా పెరిగిపోతున్నాయి. పనిచేస్తున్న సంస్థనే ఆధారం చేసుకుని కొంతమంది సొంత ఖజానా నింపుకునేందుకు అనేకమైన అక్రమ నిర్మాణాలు జరుగుతున్న





కుర్చీలకు పరిమితం అవుతు అక్రమ నిర్మాణదారులకు కొమ్ము కాస్తూ నిర్మాణలు చేసుకునే దిశగా అడుగులు వేస్తూ అక్రమ నిర్మాణాలు జరిగేందుకు ప్లానింగ్ అధికారులే తోడ్పాటు అందిస్తున్నారు ఫిర్యాదులు వస్తే చిన్నచిన్న రంధ్రాలతో తూతు మంత్రపు చర్యలు తీసుకొని మరలా కొద్ది రోజుల్లోనే చర్యలు తీసుకున్న నిర్మాణాలను పూర్తి చేసేందుకు అధికారులు తోడ్పడుతున్నారు ఈతంగమంతా జోన్ 8 టౌన్ ప్లానింగ్ లో పరిపాటిగా మారింది అనాధికారిక నిర్మాణాలు ప్రోత్సాహంలో టిపివో ప్రథమ పాత్ర పోషిస్తున్నారు అని స్థానికులు ఆరోపిస్తున్నారు ఈ అధికారి ప్రజలకు అందుబాటులో లేకుండా అక్రమ నిర్మాణాలు దారులకు మాత్రము అందుబాటులో ఉంటూ వారి నిర్మాణాలు జరిగేదిసగా అడుగులు వేస్తున్నారు ఎవరైనా ప్రశ్నిస్తే నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ కాలయాపన చేస్తూ. ఈ జోన్ లో ఉన్న జర్నలిస్టులు కాకుండా ఆరిలోవ గాజువాకలో ఉన్న జర్నలిస్టులకు ఈయన సహాయ సహకారాలు అధికంగా అందిస్తున్నారని స్థానిక జర్నలిస్టులు ఆరోపణలు చేస్తూ ఉన్నారు ఈయన ఉన్నత అధికారులు మాట వినరంట టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనలతో పని లేదంట అనేకమైన అక్రమ నిర్మాణాల్లో కొద్ది కాలంలోనే ఈ జోన్లోనే జరిగాయి ఉన్నత స్థాయి అధికారులు హెచ్చరిస్తున్నప్పటికిని నిర్లక్ష్యముగా వ్యవహరిస్తూ వారి యొక్క ఆదేశాలను బేకాతరుచేస్తూ అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారని స్థానికులు మండి పడుతున్నారు గట్టిగా ప్రశ్నిస్తే అందరూ నిజాయితీగా ఉన్నారా అందరూ చిట్టాలు నా దగ్గర ఉన్నాయి అని బాహాటంగానే చెప్తున్నారు ఈ అధికారి మరి జీవీఎంసీ కమిషనర్ ఆదేశాలను ఖాదర్ చేస్తారా అంటే.. అదో ప్రశ్నార్ధకం...ఈ మధ్యకాలంలో పెందుర్తి, సుజాతనగర్,వేపగుంట,సింహాచలం,గోపాలపట్నం, పరిసర ప్రాంతాల్లో అనేకమైన అక్రమ నిర్మాణాలు జరిగాయి. 502,483,464, సచివాలయాల్లో గోపాలపట్నం, ఎల్లపవానిపాలెం అక్రమ నిర్మాణాల తీరు ఇదే రకంగా ఉంది మరి జీవీఎంసీ కమిషనర్ జోన్8,లా జరిగే అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకొని సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటారా అని ప్రజలు కమిషనర్ స్పందించే తీరు ఎలా ఉంటుందని ఎదురు చూస్తున్నారు.

# కార్పొరేటర్ గానే కాదు క్రీడల్లోనూ సత్తా చాటిన ఉషశ్రీ

- **బ్యాడ్మింటన్ పోటీల్లో కార్పొరేటర్ ఉషశ్రీ 'గోల్డ్' మెడల్స్ జోరు**
- **క్రీడల్లో తమ సత్తా చాటుతున్న ఉషశ్రీ**
- **జిల్లా స్థాయి మాస్టర్స్ ఛాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాలు కైవసం**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** గాజువాకలోని రాజీవ్ గాంధీ స్టేడియంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - 2026 పోటీల్లో జీవీఎంసీ 43వ వార్డు కార్పొరేటర్ ఉషాశ్రీ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈ టోర్నమెంట్‌లో ఆమె ఏకంగా మూడు విభాగాల్లో బంగారు పతకాలను సాధించి క్లీన్ స్వీప్ చేశారు. 45 ఏళ్ల పైబడిన (45ం) విభాగంలో జరిగిన పోటీల్లో ఉషాశ్రీ తన ప్రతిభతో ప్రత్యర్థులను చిత్తు చేశారు. అద్భుత పోరాట పటిమ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. సమన్వయంతో ఆడి స్వర్ణ పతకాన్ని సాధించారు. ఈ విభాగంలోనూ విజేతగా నిలిచి హ్యాట్రిక్ గోల్డ్ మెడల్స్‌తో జిల్లా ఛాంపియన్‌గా నిలిచారు. ఒకే టోర్నీలో మూడు విభాగాల్లో విజేతగా నిలిచిన కార్పొరేటర్ ఉషాశ్రీని తోటి కార్పొరేటర్లు, క్రీడాకారులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున అభినందిస్తున్నారు. ఈ విజయం పట్ల ఆమె స్పందిస్తూ.. నిరంతర సాధన, క్రీడల పట్ల ఉన్న మక్కువతోనే ఈ విజయం సాధ్యమైందని ఆనందం వ్యక్తం చేశారు.



# విశాఖ జిల్లాకు వంద ఎలక్ట్రికల్ బస్సులు

- **గ్లాస్ బ్రిడ్జి సందర్శించిన రవాణా మంత్రి**
- **పర్యాటకులకు మరింత మెరుగైన సేవలు అందిస్తాము**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** పర్యాటక కేంద్రాలకు వచ్చే పర్యాటకులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులు మరిన్ని పెంచుతామని మెరుగైన సేవలు అందిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండవల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు విశాఖ జిల్లాలోని వివిధ ముఖ్యమైన పర్యాటకేంద్రాలను పరిశీలించారు అందులో భాగంగా కైలాసగిరి పై ఉన్న కొత్తగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జిని సందర్శించి అభినందించారు ఇదే విధంగా పర్యాటక కేంద్రాలు మరింత అభివృద్ధి చేయాలని ఇదే రకమైన అభివృద్ధి మిగతా దగ్గర కూడా ఉండాలని కోరారు అదేవిధంగా పర్యాట కేంద్రాలను సందర్శించే పర్యాటకులకు ట్రాన్స్పోర్ట్ ఇబ్బంది లేకుండా మరిన్ని బస్సులు పెంచుతామని ఆయన తెలిపారు. విశాఖపట్నం జిల్లాకు వంద ఎలక్ట్రికల్ బస్సులు మంజూరు అయినాయని ఆయన తెలిపారు. మంత్రితోపాటు వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, పార్వతీపురం శాసనసభ్యులు భూనే విజయకుమార్, ఏపీఎస్ఆర్టీసీ



ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ గీత, రీజనల్ మేనేజర్ విశాఖపట్నం బి అప్పలనాయుడు, అసిస్టెంట్ మేనేజర్ మూర్తి, చీఫ్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ మోహన్ రావు మొదలగు వారు పాల్గొన్నారు.

# లడ్డూపై అబద్ధాలు.. భక్తుల మనోభావాలతో ఆటలా?

◆ నిజాలు తేలినా చంద్రబాబు ఎందుకు క్షమాపణ చెప్పరు? ◆ రాజకీయ లబ్ధి కోసం దేవుడిని వాడుకోవడం దుర్మార్గం ◆ మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు కలిసిందని పచ్చి అబద్ధాలు చెప్పి, కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను చంద్రబాబు నాయుడు దెబ్బతీశారు. ఇప్పుడు ఆ ఆరోపణల్లో నిజం లేదని దేశంలోని అత్యున్నత సంస్థలు తేల్చిచెప్పినా, ఆయనలో పశ్చాత్తాపం లేకపోవడం దురదృష్టకరమని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ధ్వజమెత్తారు. శనివారం నరసన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు గానీ, గొడ్డు మాంసం కొవ్వు గానీ లేదని ఎన్ డి డి బి, ఎన్ డి ఆర్ ఐ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు స్పష్టం చేశాయని ధర్మాన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి అపవిత్రపు మాటలు మాట్లాడి తిరుమల ప్రతిష్టను చంద్రబాబు మసకబార్చారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడిని, ప్రసాదాన్ని వాడుకోవడం క్షమించరాని నేరం. నిజాలు బయటపడ్డాక చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలతో భక్తుల్లో సందేహాలు రేకెత్తించి, వారి మనోభావాలను గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.

## - డైవర్షన్ పాలిటిక్స్.. దాడుల పర్వం

ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇటువంటి దారుణమైన ఆరోపణలు చేస్తున్నారని ధర్మాన విమర్శించారు. చంద్రబాబు హయాంలోనే టీటీడీకి నాణ్యత లేని ట్యాంకర్లు వెళ్లాయని సీబీఐ విచారణలో తేలిందని, ఆ నిజాన్ని కప్పిపుచ్చేందుకు ఇప్పుడు వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నిస్తున్న మా నాయకుల ఇళ్లను తగలబెట్టడం, అధికార బలంతో భయపెట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. అయోధ్యకు పంపిన లడ్డూల విషయంలోనూ పవన్ కళ్యాణ్ పదేపదే అబద్ధాలు చెబుతూ భక్తులను అయోమయానికి గురిచేస్తున్నారని దుయ్యబట్టారు.

## ప్రక్షాళన అంటే ఇదేనా?

టీటీడీని ప్రక్షాళన చేస్తానని చెబుతూ సమర్థులైన అధికారులను ఎందుకు బదిలీ చేస్తున్నారని ధర్మాన ప్రశ్నించారు. చంద్రబాబు తన నీచ ప్రచారాలను ఇప్పటికైనా కట్టిపెట్టి, హిందువుల మనోభావాలను గౌరవించాలని హితవు పలికారు. పరిపాలనలో ఘోరంగా విఫలమై, హామీలను అమలు చేయలేక దేవుడి పేరుతో రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపీపీలు ఆరంగి మురళిధర్ , వాన గోపి ,ముద్దాడ బైరాగి నాయుడు, జెడ్పీటీసీ చింతు రామారావు,రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు , రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న , డి ఎల్ డి ఏ చైర్మన్ నక్క తులసి దాస్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కె. సిహెచ్ గుప్తా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ముంజేటి కృష్ణారావు,జిల్లా అధికార ప్రతినిధి బార్ల వేణు గోపాల్ ,జిల్లా కార్యదర్శి యాళ్ళ శ్యామసుందర్ నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, వరుదు వంశీకృష్ణ ,సర్పంచ్ బురల్లి శంకర్, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు,మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు దంత రమణ , మండల ఆర్ టీ ఐ అధ్యక్షులు దుల్ల రమణ, కత్తిరి అప్పలనాయుడు, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు , మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్, కనపల అరవింద్, పంచిరెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో పాఠశాలలు నిర్మిస్తామనడం సిగ్గుచేటు

## - మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన సభ్యులు




**పలాస, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలలకు నిధులు మంజూరు చేయకుండా దాతలు సహకారం కోసం ఎదురుచూడడం సిగ్గు చేటు అని,నిధులు మంజూరు చేయకపోతే పాఠశాలలు ఏలా అభివృద్ధి చెందుతాయని మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉంగ సాయికృష్ణ, బొడ్డపాడు సర్పంచ్ తామాడ మదన్ లు విద్యాశాఖ అధికారి సిహెచ్ శ్రీనివాసరావును నిలదీశారు.పలాస మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ ఉంగ ప్రవీణ అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేయడం జరిగిందని,కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక దాతలు,స్వచ్ఛంద సంస్థలు,పూర్వ విద్యార్థులు వైపు చూడాల్సిన పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేసారు.బొడ్డపాడు ఉన్నత పాఠశాలలో భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని వాటిని తొలగించాలని,త్వరగా నిధులు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేయాలని కోరారు. చినంచల ఎంపీటీసీ బమ్మిడి దుర్యోధన మాట్లాడుతూ గ్రామాల్లో పైపులైన్లు వేశారు తప్ప నీరు సక్రమంగా పంపిణీ జరుగడం లేదని,ఎక్కడెక్కడ పైపులైన్లు లీక్ లు, కొళాయిలు మరమ్మతులకు గురవుతున్న కూడా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ ధనుంజయను నిలదీశారు.అక్షర ఆంధ్ర గ్రామాల్లో ఎక్కడ జరుగడం లేదని,గ్రామాల్లో ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా వాలంటీర్లును ఏలా నియమిస్తారని ఎపిఎం జాంబవతిను మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉంగ సాయికృష్ణ ప్రశ్నించారు.సర్పంచ్ తామడ మదన్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇటీవల ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించారని, స్థానిక ప్రజాప్రతినిధులకు ఎందుకు ఆహ్వానం పలకలేదని పశుసంవర్థక శాఖ అధికారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస రెవెన్యూ అధికారి మన్మధరావు మాట్లాడుతూ పాసు పుస్తకాల్లో తప్పులు లేకుండా సరిచేసి పంపిణీ చేస్తామని చెప్పడంతో ఎంపిటిసి బమ్మిడి దుర్యోధన, సాయికృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రెవెన్యూ అధికారులుగా ఉన్నారు,కూటమి ప్రభుత్వంలో మీరే రెవెన్యూ అధికారులుగా ఉండి పాసు పుస్తకాలు తప్పులు సరి చేసి పంపిణీ చేయడం ఏమిటని ప్రశ్నించారు.ఇలాగేనా విధులు నిర్వహిస్తున్నారంటూ నిలదీశారు.పలాస ఉద్యానశాఖ అధికారి శంకర్ దాస్ మాట్లాడుతూ ఉద్యానవన పంటలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, ఇప్పటి వరకు సుమారు 14 వేల హెక్టార్లకు సబ్సిడీ మంజూరైందని,మిగిలిన పంటలకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వసంత కుమార్, డిప్యూటీ ఎంపిడిఓలు మెట్ట వైకుంఠ రావు, సవర ఉమాపతి, ఎఓ అనురాధ, సీనియర్ అసిస్టెంట్ మన్మధరావు, వైస్ చైర్మన్లు తలగాన శ్రీరాములు, సవర దాలమ్మ, ఎంపిటిసిలు,సర్పంచులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం..!



**నరసన్నపేట, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయితీ ఎన్నికల కోసం ఓటర్ జాబితాలు సిద్ధం చేయండని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారిచేయడంతో గ్రామపంచాయతీ ఎన్నికలపై నెలకొన్న సందిగ్ధం తొలగిపోయింది. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయన్న సంకేతం రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. గ్రామ పంచాయతీల సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం, రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డు వారీ ఫోటో ఓటరు జాబితాలను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. 01.01.2026 ను అర్హత తేదీగా తీసుకుని అసెంబ్లీ ఓటరు జాబితాలను ఆధారంగా చేసుకుని ఈ జాబితాలు తయారు చేయాలి. సిద్ధమైన ఓటరు జాబితాలను 09.03.2026 న ప్రచురించనున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ దృష్ట్యా ఈ ప్రక్రియ చేపట్టబడుతున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ఆదేశాలతో సర్పంచ్ పదవి ఆశవాహుల్లో అలజడి మొదలుకానుంది.

# రోడ్డు ప్రమాదం యువకుడి మృతి



**నందిగాం, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం కర్లపూడి గ్రామం సమీపంలో ఆదివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని వీ.ఖగేశ్వరరావు (25) మృతి చెందాడు. హుకుంపేటలో నివాసముంటున్న యువకుడు ద్విచక్రవాహనంపై చిన్నతామరాపల్లి-కర్లపూడి మార్గంలో వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. కాగా మృతుని సొంతూరు సంతబొమ్మాళి మండలం లోని పాలతలగాం గ్రామం. నందిగాం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటి పన్నులు చెల్లించాలి

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** పంచాయతీ రాజ్ కమీషనర్ ఆదేశాలు మేరకు దంత, సరియాపల్లి గ్రామ పంచాయతి ప్రజలు ఇంటి పన్నులు ఈ నెల 14 లోపు అందరూ చెల్లించగలరని పంచాయతీ కార్యదర్శి బోకర నరేష్ విజ్ఞప్తి చేశారు. నేటి నుండి 2025-2026 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నులు బకాయిలు ప్రతి రోజు, ఈ నెల 14 వ తేదీ వరకు గ్రామ సచివాలయం, గ్రామపంచాయతీ కార్యాలయం ల నందు ఇంటి పన్నులు కట్టించుకోబడునని ఆయన తెలియజేశారు. చాలా వరకు ఇంటి పన్నులు చెల్లించి యున్నారు. కొంతమంది ఇంకనూ చెల్లించలేదు. ఈ రెండు పంచాయతీలోని ప్రజలు ఇంటి పన్నులు చెల్లింపులు విషయంలో సహకరించాలని ఆయన కోరారు.





## మంత్రి లోకేష్‌ను కలిసిన ఏఎంసి డైరెక్టర్ "అంబటి"



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్‌ను కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంబటి రామకృష్ణ మంగళగిరి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంబటి రామకృష్ణ వినతి పత్రమును అందజేశారు. ప్రస్తుతం సంతోష పురం గ్రామ పంచాయతీలో ఉన్న పిట్టలమెట్ట, ఖడ్గవలస గ్రామాలను ఒక పంచా యతీగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని మంత్రివర్యులు నారా లోకేష్‌ను కోరారు. సమస్యలు పరిష్కారానికి సంబంధించి మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించడం జరిగిందని కురుపాం ఏఎంసి డైరెక్టర్ అంబటి రామకృష్ణ తెలిపారు.

## తోటపల్లి దేవస్థానశీను ప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దుతాం

– జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన తోటపల్లి దేవస్థానాన్ని ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి వెల్లడించారు.క్షేత్ర సందర్శనలో భాగంగా ఆలయ పరిసరాలను, జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను అందజేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తోటపల్లి క్షేత్రానికి ఉన్న చారిత్రక ప్రాశస్త్యాన్ని, భక్తుల నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకుని ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తోటపల్లి క్షేత్రం కేవలం ఒక ఆలయమే కాకుండా, ప్రకృతి ఒడిలో ఉండి పర్యాటకులను కూడా ఆకర్షించే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. భక్తులకు అవసరమైన తాగునీరు, విశ్రాంతి గదులు మరియు ఆధునిక శౌచాలయాల నిర్మాణం చేపట్టడం.దేవాలయ పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చేందుకు ఉద్యానవనా లను అభివృద్ధి చేయాలన్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల క్రమబద్ధీకరణ మరియు సి సి టివి నిఘా ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్, ట్రస్టు బోర్డు చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు, రెవెన్యూ అధికారులు, ఆలయ అర్చకులు వి వి అపలాచార్యులు, ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, కురుపాం ఏ ఎం సి డైరెక్టర్ అంబటి రామక్రిష్ణ తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి అనూహ్యస్పందన లభించింది. హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో, స్థానిక వడమరోడ్డు లోగల కేశవసాయి జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ శిబిరాన్ని ఏ.పీ.తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు,ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి, ఇటువంటి రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చునని, రక్తదానంచేయడం కూడా, దాతలు ఆరోగ్యానికి ఎంతోమేలు చేకూరుస్తుందని అన్నారు. అవగాహన ఉన్న ప్రతి ఒక్కరు తమ తోటివారితో, రక్తదానం అవసరాన్ని ఉపయోగాన్ని వివరించి చైతన్య పరచాలని వారు కోరారు. రక్తదాన శిబిరాన్ని స్థానిక చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ జె రవీంద్ర కుమార్ పర్యవేక్షించారు. హెల్పింగ్ హాండ్స్ రాష్ట్ర అధ్యక్షుడు యవర్ణశేఖర్, ఉమ్మడి శ్రీకాకుళంజిల్లా అధ్యక్షుడు బి.రాజశేఖర్,స్టేట్ జాయింట్ సెక్రటరీ ఎస్.పద్మరాజు,రెడ్ క్రాస్ సభ్యులు పి.చైతన్య, సత్యనారాయణ, ఉమాశంకర్ తో పాటు, కళాశాల ప్రిన్సిపల్ ఎస్. వెంకటరమణ,హెల్పింగ్ హాండ్స్ సభ్యులు సంతోష్, పి.రమేష్, శంకర్, కృష్ణ,సురేష్ పాలకొండ ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఈ రక్తదాన శిబిరంలో డోనర్స్ 30 మంది పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తికి చర్యలు

– మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు – ప్రారంభమైన రహదారి పనులు పరిశీలించిన జేఈ గౌరీశంకర్రావు

– పనులు విషయంలో తగు సూచనలు సలహాలు అందజేత






**గరుగుబిల్లి, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పెదగుడబ ఆర్ అండ్ బి రహదారి జంక్షన్ నుంచి సన్యాసిరాజుపేట గ్రామం వరకు ప్రస్తుతం చేపడుతున్న తారు రోడ్డు నిర్మాణం పనులను నిర్దేశించి న సమయంలోగా పూర్తి చేయాలని మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీ శంకర్రావు కాంట్రాక్టర్ ప్రతినిధి కి సూచించారు.ఈమేరకు ఆర్ అండ్ బి రహదారి జంక్షన్ నుంచి సన్యాసి రాజుపేట గ్రామం వరకు దాదాపు కోటి పది లక్షల రూపాయలతో నిర్మాణం చేపడుతున్న రహదారి ఆనిర్మాణం పనులను ఆదివారం మండల ఇంజినీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు పరిశీలించారు.ఈ సందర్భంగా చేపడుతున్న పనులను పరిశీలించిన అనంతరం మండల ఇంజనీరింగ్ అధికారి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ తారు రోడ్డు నిర్మాణం పనులను ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.అదే విధముగా రహదారి నిర్మాణం పనులకు సంబంధించి నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని మండల ఇంజనీరింగ్ అధికారి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల పరిధిలో రహదారుల నిర్మాణము పనులు ప్రస్తుతం ప్రారంభమయ్యాయన్నా రు.ఈపరిశీలనలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ నెల్లి ఈశ్వరరావు, కాంట్రా క్టర్ ప్రతినిధి శశీబశీగి సింహాచలం నాయుడు తదితరులు వున్నారు.

## గిరిజన పాఠశాలలో అనుచిత కార్యక్రమాలు

– ఫేర్వెల్ ముసుగులో నీలకంఠాపురంలో నైతిక పతనం

– బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ – తక్షణమే హెచ్ఎం,వార్డెన్‌లను సస్పెండ్ చేయాలి





**పార్వతీపురం, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు విద్యాబుద్ధులు, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలు నేర్పాల్సిన ఉపాధ్యాయులే అనుచితంగా వ్యవహరించి విద్యా వ్యవస్థను అపహాస్యం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కురుపాం మండలం నీలకంఠాపురంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో ఇటీవల 10వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన ఫేర్వెల్ డే కార్యక్రమంలో అనుచిత కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత ఉపాధ్యాయులే స్వయంగా ఇలాంటి కార్యక్రమాలకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం.చిన్న వయసులో ఉన్న విద్యార్థుల ముందే సాంప్రదాయబద్ధతకు, విద్యా సంస్కారాలకు విరుద్ధమైన ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా వారి మానసిక వికాసంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఏఐఎస్ఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. విద్యాలయం అనేది సంస్కారం, క్రమశిక్షణ, భవిష్యత్తుకు దారి చూపే పవిత్ర కేంద్రంగా ఉండాలని, అలాంటి స్థలంలో ఈ తరహా ఘటనలు జరగడం సమాజానికి తలవంపుగా మారిందని పేర్కొన్నారు.ఉపాధ్యాయులే విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన పరిస్థితుల్లో ఈ రకమైన ఘటనలు జరగడం అత్యంత ఆందోళనకరమని రవికుమార్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను నమ్మకంతో పాఠశాలకు పంపిస్తే,అక్కడ ఇలాంటి అనుచిత కార్యక్రమాలు జరగడం బాధాకరమని స్థానికులు, తల్లిదండ్రులు వాపోతున్నారు. విచారణ చేపట్టాలని డిమాండ్.లిఈ ఘటనపై గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. బాధ్యులను శిక్షించకపోతే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.విద్యార్థులను సన్మార్గంలో నడిపించాల్సిన ఉపాధ్యాయులే తప్పుదారి పట్టించడం వల్ల విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుని కఠిన చర్యలు చేపట్టాలని అయన కోరుతున్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

ఎస్ఐ వై.అమ్మన్న రావు



**సీతంపేట మేజర్ న్యూస్ :** వాహన దారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని స్థానిక ఎస్ ఐ వై అమ్మన్న రావు హితవు పలికారు. ఆదివారం స్థానిక సంత మార్కెట్ చైతన్య సదస్సు నిర్వహించారు. హెల్మెట్ ధరించాలని, సైబర్ నేరాలకు పాల్పడరాదని, మద్యానికి, మత్తు పదార్థాలుకు దూరంగా ఉండాలని ఎస్ఐ అమ్మన్న రావు స్పష్టం చేశారు. స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# వైసీపీవారు నీచమైన రాజకీయాలు మానుకోవాలి



**రామభద్రపురం, ఫిబ్రవరి 8.(మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్ పార్టీ నాయకులు నీచమైన రాజకీయాలు మానుకోవాలని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కరణం విజయ భాస్కర్ తెలిపారు. మండల పరిధిలోని ఇట్లామామిడిపల్లి గ్రామంలో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పినప్పుడు వారిలో మార్పుగానీ, పశ్చాతా పంగానీ లేదన్నారు. తిరుమల తిరుపతి లడ్డూ కల్తీ విషయంలో అడ్డంగా బుక్కయి నప్పటికీ వితండవాదం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హిందువుల వ ఎనోభావాలను తీవ్రంగా గాయపరిచిన వైసీపీ వారు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడడంలో కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకువెళు తున్నారని తెలిపారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతు తెలిపారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు లెంక చిట్టిరాజు, బెల్లాన నర్సింగ్, పువ్వల మహేష్ పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం.. ఐక్యంగా పోరాడుదాం

## - నందిగాంలో ఐదు గ్రామాల రైతుల సమావేశం - భూములను కాపాడుకోవడమే సమైక్య నినాదం





**భోగాపురం, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ :** ఒకే మాటపై ఒకే తాటిపై.. రైతన్నల వేదన భూములను రక్షించుకునే రోదన.. చేయి చేయి కలుపుదాం మన భూములను కాపాడు కుందాం.. ఇదండీ భోగాపురం మండలం నందిగాం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ప్రధాన ఉద్దేశం. సుమారు ఐదు గ్రామాలకు చెందిన రైతులు, గ్రామ పెద్దలు అంతా ఒక్కటిగా కూర్చుని సమావేశం నిర్వహించారు. విమానాశ్రయం రావడం అభివృద్ధి పరుగులంటూ అనుకున్నామే తప్ప మన భూములే హరించుకు పోతారన్న నిజం రైతన్నల గుండెల్లో వేదన మొదలైంది. ఇటీవల కాలంలో జిల్లాస్థాయి అధికారులు కొందరు పారిశ్రామికవేత్తలతో కలిసి వచ్చి భూముల మీద సర్వే చేయడంపై ఒక్కసారిగా ఆయా ప్రాంతాలన్నీ ఉలిక్కిపడ్డాయి. మా ప్రాంతాల్లో ఎలాంటి ఐటీ కంపెనీలు వద్దని, ప్రతి ఒక్కరూ వ్యవసాయ భూముల మీదే ఆధారపడి బ్రతుకుతున్నామంటూ వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైతే ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతుందో దానిని విరమించుకొని రైతన్నలను కాపాడాలంటూ వారంతా వేడుకున్నారు. ఇదే కొనసాగితే భవిష్యత్తులో రైతన్నల ఆగ్రహ జ్వాలలను సైతం వినిపించడానికి సిద్ధంగా ఉన్నామని వారంతా సమావేశంలో ఒక్కటిగా నినదించారు. ఈ కార్యక్రమంలో నందిగాం సర్పంచ్ గరే మురళీమోహన్, నడిపిల్లి సర్పంచ్ లంకలపల్లి శ్రీనివాసరావు, నాతవలస సర్పంచ్ రమణ, ఏఎంసి డైరెక్టర్ గరె వెంకటరమణ, వల్లంశెట్టి వెంకటప్పారావు, కొప్పెర్ల రామ్మూర్తి, మధురకవి గోపి తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

# గుర్ల, గోషాడలో వైసీపీ కమిటీలు నియామకంలో పాల్గొన్న" జడ్పిటిసి"



గుర్ల,ఫిబ్రవరి 8మేజర్ న్యూస్: మండలంలో గుర్ల, గోశాడ గ్రామాలలో వైసిపి కమిటీలు నియామకంలో జడ్పిటిసి శీర అప్పలనాయుడు పాల్గొని దిశా నిర్దేశం చేశారు.ఆదివారం ఆయా గ్రామాలలో కార్యకర్తల తో మాట్లాడి కమిటీలను నియమించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా వైసీపీ కమిటీ పాటుపడాలని కోరారు.పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు అందించే జగన్ ప్రభుత్వం పట్ల ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. అదే స్ఫూర్తితో వైసిపి కమిటీ కార్యకర్తలు అంతా స్థానిక ఎన్నికలు రానున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే బాధ్యత తీసుకోవాలన్నారు. జగన్ ప్రభుత్వం హయాలో ప్రజలకు జరిగే మేలును కూడా వివరించాలని సూచించారు. కష్టపడే ప్రతి కమిటీ సభ్యులకు రానున్న రోజుల్లో గుర్తింపు ఉంటుందని వివరించారు. శాసనమండలి విపక్షత నేత,రాష్ట్ర మాజీ మంత్రివర్యుల బొత్స సత్యనారాయణ ఆదేశాలు,జడ్పీ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలుడ అనుబంధం విభాగాల కమిటీలు నియామకం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి పతివాడ సీతారాం, పార్టీ పెద్దలు,యూత్ తదితరు పాల్గొన్నారు

# పార్టీ బలోపేతానికి కమిటీలు బాధ్యతగా ఉండాలి "బొత్స అనూష"



**గుర్ల, ఫిబ్రవరి 8మేజర్ న్యూస్ :** పార్టీ బలోపాతానికి కమిటీలు కృషి ఎంతో అవసరమని బొత్స అనూష పేర్కొ న్నారు. ఆదివారం దమరసింగి గ్రామంలో గ్రామ కమిటీ నియామకంలో ఆమె పాల్గొని కార్యకర్తలకు సూచనలు చేశారు, ఈ సందర్భంగా ఆమెకు గ్రామ ప్రజలు సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిటీలు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పార్టీ బలం పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

కూటమి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ప్రజల్లో వివరిస్తూ పార్టీ బలాన్ని పెంచాలన్నారు.ఈ కార్యక్రమంల పార్టీ నేతలు జడ్పిటిసి సీర.అప్పలనాయుడు, డివిజన్ ఇంచార్జ్ బెల్లాన బంగారీ నాయుడు క్లస్టర్ ఇంచార్జ్లు జమ్ము స్వామి నాయుడు, కెంగువ మధుసూదన్ రావు, బొల్ల మణి, కెల్ల సూర్యనారాయణ, శ్రీను బాబు తదితరు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

# గుర్ల,గోషాడలో వైసీపీ కమిటీలు నియామకంలో పాల్గొన్న" జడ్పిటిసి"



**గుర్ల,ఫిబ్రవరి 8మేజర్ న్యూస్ :** మండలంలో గుర్ల, గోశాడ గ్రామాలలో వైసిపి కమిటీలు నియామకంలో జడ్పిటిసి శీర అప్పలనాయుడు పాల్గొని దిశా నిర్దేశం చేశారు.ఆదివారం ఆయా గ్రామాలలో కార్యకర్తల తో మాట్లాడి కమిటీలను నియమించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా వైసీపీ కమిటీ పాటుపడాలని కోరారు.పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు అందించే జగన్ ప్రభుత్వం పట్ల ప్రజలకు విశ్వాసం ఉందన్నారు.అదే స్ఫూర్తితో వైసిపి కమిటీ కార్యకర్తలు అంతా స్థానిక ఎన్నికలు రానున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే బాధ్యత తీసుకోవాలన్నారు.జగన్ ప్రభుత్వం హయాలో ప్రజలకు జరిగే మేలును కూడా వివరించాలని సూచించారు.కష్టపడే ప్రతి కమిటీ సభ్యులకు రానున్న రోజుల్లో గుర్తింపు ఉంటుందని వివరించారు. శాసనమండలి విపక్షత నేత,రాష్ట్ర మాజీ మంత్రివర్యుల బొత్స సత్యనారాయణ ఆదేశాలు,జడ్పీ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలుడ అనుబంధం విభాగాల కమిటీలు నియామకం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి పతివాడ సీతారాం, పార్టీ పెద్దలు,యూత్ తదితరు పాల్గొన్నారు.

# కృష్ణాపురంలో శరవేగంగా తాగునీటి పైపులైన్ పనులు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** మండలంలోని చౌడువాడ పంచాయతీలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగిపోతూనే ఉన్నాయి. పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి పరిసర ప్రాంతాలకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడం తో పాటు ఆ ప్రాంతానికి వీధి కులాయిలు కూడా నోచుకోక పోవడంతో తాగునీటి సమస్యను నివారించేందుకు వైసీపీ నాయకుడు మొంగం నాగబాబు సూచన మేరకు పంచాయతీ సర్పంచ్ కొయ్య సన్యాసమ్మ పంచాయతీ నిధులతో పంచాయతీ నిధులతో తాగునీటి పైపులైను పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. కృష్ణాపురం ఆంజనేయ స్వామి గుడి నుంచి మొంగం రాజు గృహాల వరకు ఈ పైపులైను పనులు శరవేగంగా పూర్తి చేసి తాగునీటి సమస్యను నివారించేందుకే పంచాయతీ నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచు సన్యాసమ్మ, మాజీ సర్పంచ్ కొయ్య ఎల్లన్న రెడ్డి పేర్కొన్నారు.

# రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన



**పాలకొండ (మేజర్ న్యూస్) :** పట్టణంలో ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి అనూహ్యస్పందన లభించింది. హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో,స్థానిక వడమరోడ్డు లోగల కేశవసాయి జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ శిబిరాన్ని ఏ.పీ.తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు,ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి,ఇటువంటి రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చునని, అలాగే రక్తదానంచేయడంకూడా,దాతలు ఆరోగ్యానికి ఎంతోమేలు చేకూరుస్తుందని అన్నారు. అవగాహన ఉన్న ప్రతి ఒక్కరు తమ తోటివారితో, రక్తదానం అవసరాన్ని ఉపయోగాన్ని వివరించి చైతన్య పరచాలని వారు కోరారు. రక్తదాన శిబిరాన్ని స్థానిక చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ జె రవీంద్ర కుమార్ పర్యవేక్షించారు. హెల్పింగ్ హాండ్స్ రాష్ట్ర అధ్యక్షుడు యవర్ణశేఖర్, ఉమ్మడి శ్రీకాకుళంజిల్లా అధ్యక్షుడు బి.రాజశేఖర్,స్టేట్ జాయింట్ సెక్రటరీ ఎస్.పద్మరాజు,రెడ్ క్రాస్ సభ్యులు పి.చైతన్య, సత్యనారాయణ, ఉమాశంకర్ తో పాటు,కళాశాల ప్రిన్సిపల్ ఎస్. వెంకటరమణ,హెల్పింగ్ హాండ్స్ సభ్యులు సంతోష్, పి.రమేష్,శంకర్,కృష్ణ,సురేష్ పాలకొండఏరియాఆసుపత్రి సిబ్బంది ఈ రక్తదాన శిబిరంలో డోనర్స్ 30 మంది పాల్గొన్నారు.

## బొబ్బిలి రాజా కాలేజీ పక్కన వృధాగా పోతున్న నీరు

**పట్టణ సుందరీకరణ సరే! తుప్పు పట్టిన పైపులు పై శ్రద్ధ ఏది ? గతంలో రోజు తప్పించి రోజు కుళాయిలు ఇచ్చేవారు - నేడు ఎప్పుడు ఇస్తారో మహిళలు ఎదురు చూడాల్సిందే!**



**బొబ్బిలి, ఫిబ్రవరి 08 (మేజర్ న్యూస్) :** పట్టణంలో సుందరీకరణ పై ఉన్న శ్రద్ధ త్రాగునీరు పై పాలకులకు చిత్తశుద్ధి లేదు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణం ఎక్కడ చూసినా లీకుల తో ప్రజలు త్రాగు నీటి కి ఇబ్బందులు పడుతున్నారు. పైపులు లీకులతో త్రాగు నీరు కలుషితం అవుతుంది. అలాగే లీకులు పేరుతో గోతులు తవ్వి అలాగే నిరుపయోగంగా ఉంటుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తుప్పు పట్టిన ప్రధాన పైపులను మార్చి కొత్త పైపు లైన్ వేయాలని ప్రజలు కోరుతున్నారు. త్రాగు నీరు వృధా చేయవద్దు అని గోడలమీద వ్రాయడం కాదు, లీకుల పై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## ప్రతిభను కనపరస్తూ ఉన్నతంగా రాణించాలి



**బొబ్బిలి, ఫిబ్రవరి 08: మేజర్ న్యూస్ :** విద్యలో ప్రతిభను కనరస్తూ సహా కార్యక్రమాలైన కోలాటం,శాస్త్రీయ,సాంప్రదాయ నృత్యం, బిందెల నృత్యం, తదితర వాటిలో ఉన్నతంగా రాణించాలని రోటరీ మరియు కారుణ్య ఫౌండషన్ చైర్మన్ జెసి రాజు విద్యార్థులకు తెలియచేసారు. ఆదివారం స్థానిక పూల్ బాగ్‌లో ఉన్న మల్టీ టేలెంట్ డాన్స్ అకాడమీ అధ్యక్షుడు డాన్స్ మాస్టర్ కరుణ కుమార్ ఆధ్వర్యంలో కోలాటం నేర్చుకొనే బాలికలకు కోలాటం డ్రెస్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అధితిగా హాజరైన జెసి రాజు మాట్లాడుతూ చదువుతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించే కళలను, నైతిక విలువలను నేర్చుకోవాలి అని అన్నారు. విరామ సమయంలో ఇలాంటి కోలాటం, సంప్రదాయ నృత్యం నేర్చుకోవడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపిస్తున్న నిర్వాహకులను జె సి రాజు అబునందించారు.అనంతరం 15 వేలు రూపాయలు విలువచేసే కోలాటం వస్త్రాలను జె సి రాజు దం పతులు కోలాటం విద్యార్థులకు అందించారు. వీరితో పాటు సమాజ సేవకులు అప్పల నాయుడు, దూపం వాసు, చిన్ని కృష్ణ, గణేష్,అశోకమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు సంజీవిని



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** సిఎం సహాయనిధి పేదలకు సంజీవని వంటిదని ఏపీ మార్కెఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగా ర్రాజు అన్నారు. నెల్లిమర్ల టీడీపీ కార్యాలయం లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆదివారం అందజే శారు. ఆరోగ్య సమస్యలు, ఆర్థిక పరిస్థితి సమస్యలు ఉన్న ముగ్గురుకి రూ.1లక్ష 971 చెక్కులను అందజేశారు. మల్యాడ గ్రామానికి చెందిన అంబళ్ల అప్పల నాయుడుకి రూ. 25,166 చెక్కు, నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటకు చెందిన సుంకరి రమణమ్మకి రూ.45,805, పూసపాటిరేగ మండలం పూసపాటిపాలెం గ్రామానికి చెందిన తాళ్లపూడి సూర్యనారాయణకి రూ.30 వేలు చెక్కు అందజేశారు. బంగార్రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వంతోనే పారదర్శక పాలన సాధ్యమన్నారు. కార్యక్రమంలో విశాఖ నార్త్ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు సువ్వాడ రవి శేఖర్, పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి గేదెల రాజారావు, నాయకులు తాడ్డి సత్య నారాయణ, అవనాపు సత్యనారాయణ, కాళ్ల సత్యవతి, రౌతు స్వామి నాయుడు, కాళ్ల రాజశేఖర్, నల్లం శ్రీనువాసరావు, చందక గౌరి, పోతల రాజప్పన్న పాల్గొన్నారు.

# యువత క్రికెట్ బెట్టింగ్ మాయలో పడొద్దు..

### - భోగాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.దుర్గాప్రసాద్




**భోగాపురం, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ :** టి-20 క్రికెట్ వరల్డ్ కప్ ప్రారంభమైన నేపథ్యంలో ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్‌లకు యువత పాల్పడవద్దని భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కూన దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ నేటి యువత బెట్టింగులకు సంబంధించి ఆకర్షితులవుతూ డబ్బులు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐ చెప్పారు. బెట్టింగ్ లతో అప్పుల పాలై కుటుంబాలకు చెప్పలేక మానసిక ఒత్తిడికి గురవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలియజేసారు. మొబైల్ ఫోన్లలో వివిధ రకాల యాప్స్ డౌన్లోడ్ చేసి సులువుగా డబ్బులు వస్తాయనే ఆశతో బెట్టింగ్ లు ఆడితే చివరికి నష్టాలపాలవుతున్నారని పేర్కొన్నారు. కొందరు డబ్బులు కట్టలేక తల్లిదండ్రులు, బంధుమిత్రులతో బాధ పంచుకోకుండా తీవ్ర నిర్ణయాలకు వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ సమస్య వచ్చినా పోలీసులను సంప్రదించాలని, "నేను కానీ, ఉన్నతాధికారులు కానీ ఎప్పుడూ అందుబాటులో ఉంటామని బెట్టింగ్లకు దూరంగా ఉంటూ, మీ విలువైన జీవితాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. యువత చదువు, క్రీడలు, ఉద్యోగ అవకాశాలపై దృష్టి పెట్టాలని, అక్రమ ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్ లకు పూర్తిగా దూరంగా ఉంటూ క్రికెట్ ను కేవలం వినోదంగా మాత్రమే చూడాలని సూచించారు.

# ప్రభుత్వం గుర్తించని సమగ్ర శిక్ష ఉపాధ్యాయులు



**రామభద్రపురం, ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్) :** సమగ్ర శిక్ష పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లుగా మేము సర్వీసులో చేరి 13 ఏళ్లయినా విధుల నిర్వహణలో నియమ నిబంధనలు అమలు కాక అన్యాయానికి గురవుతున్నామని పి టి ఐ యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ ఎం. వెంకటరమణ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాళ్ల సురేష్, సిహెచ్ శేఖర్ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. రామభద్రపురంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మా నియామక సమయంలో పాఠశాలల పనివేళలో విధులు నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చినా రెండేళ్ల అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క పూట పనిచేయాలని మెమో జారీ చేశారన్నారు. ఈ రెండింటిలో ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని రెండు పూటలా ఒక పూటా అన్నది రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా అధికారులు అమలు చేస్తున్నారని అన్నారు. పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ అన్నది మా యొక్క డిజిగ్నేషన్ కాగా, పార్ట్ టైం ఉద్యోగులుగా పరిగణిస్తున్నారని దీనివలన మా యొక్క వేతనము ఇతర సౌకర్యాలు అమలు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. పాఠశాలలలో రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా కనీస వేతనానికి కూడా నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మా యొక్క డెసిగ్నేషన్ ఒకేషనల్ టీచర్ గా మార్చాలని గత 13 ఏళ్లుగా జిల్లా రాష్ట్రస్థాయి అధికారులు ప్రభుత్వ పెద్దల వద్ద మొర పెట్టుకుంటున్న ఫలితం లేకపోతోందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను రెగ్యులర్ ఉపాధ్యాయులు గానే పరిగణించాలని వారి యొక్క డిజిగ్నేషన్ మార్చాలని తీర్పునివ్వడం జరిగిందని, దీనిని తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జీవో నెంబర్ 73 ద్వారా ఈఎస్ఐ, ఈపీఎఫ్ అమలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చినా ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. ఇటీవల విజయనగరం జిల్లా ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పి టి ఐ లు రెండు పూటలా విధులు నిర్వహించాలని ఆర్జేడి మౌఖిక ఆదేశాలు ఇచ్చియున్నారని, అందుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ఆర్జేడి గారికి మెమోరాండం కూడా ఇవ్వడం జరిగిందన్నారు. దీనివలన జిల్లాలో అన్ని పాఠశాలల్లో ఒకే విధంగా అమలు కాక ప్రధాన ఉపాధ్యాయులు పీటీఐల మధ్య వివాదాలు తలెత్తుతున్నాయని, కారణంగా ప్రతి నెల జీతం కోసం ఇచ్చే డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వడంలో పలు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్య పరిష్కారానికి జిల్లా విద్యాశాఖ అధికారి సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకువెళ్ళి రెండుపూటలా విధులు నిర్వహణకు ఉత్తర్వులు ఇప్పించాలని వారు కోరారు.

### 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న

# కొట్యాడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు





**లక్కవరపుకోట ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్) :** మండలంలోని కొట్యా డ గ్రామంలో గల జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు ఉన్నత విద్యాభ్యాసం చేయడంతో పాటు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు ముఖ్యంగా 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో వారు రాత్రింబవళ్లు విద్యార్థులపై శ్రద్ధ పెట్టి వారు చదువుతున్న ఇళ్లకు వెళ్లి మరీ విద్యార్థులు ఎలా చదువుతున్నది ఆరా తీస్తున్నారు ఈ కార్యక్రమం మొత్తం పాఠశాల హెచ్ఎం జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో చేస్తున్నారు.

ఉపాధ్యాయులు ఒక బృందంగా ఏర్పడి ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రాంతానికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఈ పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలంటే విద్యార్థులు శ్రద్ధగా చదివేలా తల్లిదండ్రులు కూడా దగ్గర ఉండి వారికి ప్రోత్సాహం అందించాలని చదువు యొక్క విలువను చదువు ద్వారా వచ్చే విలువను మర్యాదను పిల్లలకు అర్థమయ్యేలా చెబుతూ చదవాలనే కోరికను బాగా చదవాలనే పట్టుదలను వారిలో పెంచేందుకు తమతో పాటు తల్లి దండ్రులు కూడా భాగస్వామ్యులు కావాలని జామి అప్పలనాయుడు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు అలాగే ప్రభుత్వ పాఠశాలలో కూడా అన్ని సదుపాయాలుతో పాటు ఉత్తమ ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి మంచి మార్కులు సంపాదించేందుకు కావలసిన జ్ఞానాన్ని అందించే పట్టుదలతో పని చేసే ఉపాధ్యాయులు వున్నారు అని తమ పాఠశాలలోకూడా ఉన్నత విద్య చదివి విద్యార్థుల కు మంచి విద్యా బోధన చేసే ఉపాధయు లు ఉన్నారని ఇటువంటి తరుణం లో ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపించి మీరు మీ డబ్బును సమయాన్ని వృధా చేసుకోవద్దని కొట్యా డ ఉన్నత పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని చుట్టుపక్కల గ్రామాల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు ఇక్కడ చదివిన విద్యార్థులు జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం తో పాటు త్రిబుల్ ఐటీలాంటి ఉన్నత కళాశాలల కు ఎంపిక అవుతూ మంచి ఉద్యోగాలు ఎన్నో విజయాలను అందుకున్నారు ఆని వారి గురించి తల్లిదండ్రులకు వివరించారు తశాతం రిజల్ట్ తెచ్చుకుంటున్న పాఠశాలల్లో కొట్యాడ జడ్పీ హై స్కూల్ ముందంజ లో ఉంటుంది ఆని మీ పిల్లలను ఈ పాఠశాల లో చేర్పించండి ఆని తల్లి దండ్రులను ఆయా గ్రామాల నాయకులను కలిసి కోరారు

# ఆరోగ్య సంజీవనిగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సాయం

## లిసిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బంగారు రాజు వెల్లడి



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** తీవ్ర అనారోగ్యానికి గురై చేస్తారా చికిత్సలు చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆ ర్థిక సాయం ఆరోగ్య సంజీవనగా పనిచేస్తుందని మార్ఫెడ్ రాష్ట్ర చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా ఇన్చార్జ్ కుర్రోతు బంగారు రాజు అన్నారు. మండలంలోని పూసపాటి పాలెం పంచాయితీకి చెందిన తాటిపూడి సూర్యనారాయణ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కార్పోరేట్ ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స చేయించుకోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు స్థానిక సర్పంచ్, సర్పంచుల సంఘం తెదేపా జిల్లా అధ్యక్షుడు రౌతు స్వామి నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేశారు.

దీనితో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావడంతో ఆ చెక్కును సర్పంచ్ రైతు స్వామి నాయుడు సమక్షంలో బంగారు రాజు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అస్వస్థతకు గురైతే వారి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఆ బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధిని అందించడం ద్వారా ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య సంజీవనగా తెదేపా కూటమి ఆదుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు.

# మల్లి వీడు గ్రామంలో రచ్చబండ పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కడుబండి





**లక్కవరపు కోట, ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్) :** మండలం లోని మళ్ళి వీడు గ్రామ ము లో శనివారం రాత్రి వైసీపీ నాయకులు రచ్చ బండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు చేయడం లో విఫలం అయ్యింది అని తల్లికి వందనము రైతు భరోసా వంటి పథకాల కి సంబందించిన అర్హులైన తల్లులకు రైతులకు ఇప్పటికి ఎంతో మందికి డబ్బులు పడలేదు అని సచివాలయం చుట్టూ తిరిగి అధికారులను అడిగి అడిగి అలసి పోయి చివరకు అశలు వదిలేసారు అని ఇలా చెప్పు కుంటూ పోతే మాట ఇచ్చి అమలు కానీ పథకాలు ఎన్నో వున్నాయి అన్నారు ఇప్పుడు ప్రభుత్వ పాలన చూసి ఇటువంటి వారికా మనం ఓటు వేసి గెలిపించుకున్నాం అని భాధ పడుతూ వై ఎస్ జగన్ నే బెటర్ అని ప్రజలు అనుకుంన్నారు అన్నారు త్వరలో రానున్న సర్పంచ్ ఎన్నికలకు అందరు సిద్ధం కావాలి అని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్, ఎడ్ల కిషోర్ కుమార్, కొట్యడ శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్, ఆదిరెడ్డి అర్జున్, పెద్దిరెడ్డి వెంకటేష్, కాటేపల్లి శ్రీనివాసరావు, వైస్ సర్పంచ్,అమానపు శ్రీనివాసరావు, నేక్కల సత్యం,కసిరెడ్డి కృష్ణ, జామి ఈశ్వరరావు గొల్లపల్లి తమ్మ నాయుడు, కర్రీ త్రినాధ్, కాట్పల్లి దుర్గాప్రసాద్, మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి

# సీఎం సహాయనిది దోహదం

**– మంత్రి గుమ్మడి సంధ్యారాణి**



**పాచిపెంట/సాలూరు, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధ ఎంతో దోహదపడుతుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. ఆదివారం మంత్రి కార్యాలయం వద్ద బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం సహాయ నిధి చెక్కులు పేదలకు అండగా నిలబడుతున్నాయని సూచించారు. సీఎం సహాయనిధి నుండి లబ్ధిదారులకు 8,37,614 రూపాయల విలువైన పదమూడు చెక్కులను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అందించారు. మక్కువ మండలం కవిరి పల్లి గ్రామం అల్లు రాధకి 40,283, మక్కువ మండలం చెప్ప బుచ్చంపేట నడిమింటి సింహాచలంకి 32,884, మెంటాడ మండలం పిట్టాడ గ్రామం మర్ర ఆదిలక్ష్మికి 32,785, మెంటాడ మండలం పిట్టాడ గ్రామం ఇంజరాపు సంతోష్ కుమార్ కి1,53,930, మెంటాడ మండలం మేదపల్లి గ్రామం సన్నపు అమూలయ్య కి 1,21,661, పాచిపెంట మండలం మతుమూరు పొట్నూరి కృష్ణ కి 67,470, పాచిపెంట మండలం గడి వలస బేవర అప్పలనాయుడుకి 50,250, పాచిపెంట మండలం సలాది రమేష్ కి 57,816, సాలూరు మండలం పారనవలస కర్రీ సత్యం కి 20,000, సాలూరు మండలం మామిడిపల్లి గొర్లి సంతోష్ కుమార్ కి 1,53,930, సాలూరు పట్టణం తొమ్మిదవ వార్డు వాడిపల్లి వెంకటరావు కి 40,311, సాలూరు పట్టణం 21వ వార్డు మిగడ రామారావుకి 42,823, సాలూరు పట్టణం 14వ వార్డు వంగపండు విజయలక్ష్మికి 41,500 ఆర్థిక సహాయం అందినందుకు మంత్రి కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

## సూర్య ఎఫెక్ట్”

## మంత్రి ఆదేశాలతో రెగ్యులర్ పశు వైద్యాధికారిగా డాక్టర్ అవినాష్

**దత్తి రాజేరు (మేజర్ న్యూస్) :** ఇన్‌ఛార్జి వైద్యులు” సకాలంలో అందని పశు వైద్య సేవలు”కథనానికి మంత్రి స్పందించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాలతో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ద్వారా శనివారం దత్తిరాజేరు మండల రెగ్యులర్ పశువైద్యాధికారిగా డాక్టర్ అవినాష్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ఇన్చార్జిగా విధులు నిర్వహిం చిన డాక్టర్ సుధీర్ గజపతినగరం మండలం రెగ్యులర్ వైద్యులుగా నియ మించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలో పాడి రైతులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ పథకాలు రైతులకు చేరువయ్యాలా కృషి చేస్తానన్నారు.

## వాగ్దేవి కళాశాలలో ఎస్ఎఫ్ఐ ప్రతిభ పరీక్షకు 490 మంది హాజరు



**కొత్తవలస, ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్) :** పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి వారిలోని ప్రతిభను గుర్తించుకునేందుకుగాను మండలంలోని తుమ్మికాపల్లి గేటు సమీపంలో గల వాగ్దేవి డిఫెన్స్ అకాడమీ ఎస్ఎఫ్ఐ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కళాశాలలో నిర్వహించిన ప్రతిభా పరీక్షకు 490 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష నిర్వహించారు పరీక్ష నిర్వహణకు వాగ్దేవి డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం అన్ని విధాల సదుపాయాలను కల్పించింది ప్రశాంత వాతావరణ అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడం వలన పరీక్ష వచ్చిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు అలాగే ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ డాక్టర్ చెంబూరి చంద్రమౌళి వాగ్దేవి విద్యాసంస్థల అధినేత కోటి మహేశ్వరరావు కళాశాల డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ సతీష్ రాజకుమార్ సురేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయస్థాయి అధ్యయనానికి వెళ్తున్న జిల్లా గిరిజన మహిళ ఆరిక నరసమ్మకు వీడ్కోలు పలికిన జిల్లా వ్యవసాయ అధికారి రెడ్డి అన్నపూర్ణ



**పార్వతీపురం, ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :** మన్యం జిల్లా కురుపాం మండలం దురుబులి గ్రామానికి చెందిన ఆరిక నరసమ్మ అనే గిరిజన మహిళ అంతర్జాతీయస్థాయిలో యూరప్ లోని ఆరుదేశాల్లో 30రోజులపాటు ప్రకృతి వ్యవసాయకార్యక్రమాన్ని అధ్యయనం చేసేందుకు ఆదివారంనాడు బయలుదేరిన సందర్భంగా పార్వతీపురం రైల్వే స్టేషన్ వద్ద ఆమెకు జిల్లా వ్యవసాయ అధికారి రెడ్డి అన్నపూర్ణ, జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారులు, కుటుంబ సభ్యులు వీడ్కోలు పలికారు.ఆమె చేసిన ప్రకృతి వ్యవస్యాయ సాగు గూర్చి చెప్పేందుకు మన రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎంపిక చేయడం జిల్లాకు గర్వకారణమని ఆమెతెలిపారు. యూరప్ దేశాలకు వెళ్తున్న ఆమెను జిల్లా కలెక్టర్, జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే అభినందనలు తెలిపిందన్నారు. జిల్లాలోరైతు సాధికార సంస్థ ద్వారా అమలు చేస్తున్నప్రకృతి వ్యవసాయంలో రైతుల సంఖ్యను క్రమంగా పెంచి ఆదాయాన్ని పెంపొందించే దిశగా మంచిపేరు సాధిస్తున్నట్లు తెలిపారు పార్వతీపురం మన్యం జిల్లా నుండి ఎంపికైన ఆరిక నరసమ్మ ప్రకృతి వ్యవసాయంలో సాగు చేస్తూ, ఫార్మర్ సైంటిస్ట్ గా అకాడమీలో ఉండి అంతర్జాతీయ స్థాయి అధ్యయనానికి 30 రోజులపాటు వెళ్లడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి నరసమ్మతో పాటు అనకాపల్లి జిల్లా నుండి లాలం జ్యోతిలతో పాటు రైతుసాధికారసంస్థకు చెందిన ఇద్దరు అధికారులు ఎర్రకొండ సుధాకర్, రెండుచింతల స్వాతిలు వెళ్తున్నట్లు జిల్లా ప్రకృతి వ్యవసాయ మేనేజర్ శ్రావణ్ కుమార్ తెలిపారు.జిల్లాలో మారు మూల గిరిజన ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయ సాగును చేస్తున్న గిరిజన మహిళ నరసమ్మ అంతర్జాతీయస్థాయి అధ్యయనానికి ఎంపికై నేడు వెళు ండడం జిల్లా వ్యవసాయవిభాగానికి ఎంతో గర్వకారణమని జిల్లా వ్యవసాయ అధికారి రెడ్డి అన్నపూర్ణ, జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం డిపిఎం మూడడ్ల శ్రావణ్ కుమార్ నాయుడులు తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ నుండి, జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం నుండి ఆమెకు మనస్ఫూర్తిగా అభినందనలు చెబుతున్నట్లు తెలిపారు. ఆమె ప్రయాణం విజయవంతముగా జరగాలని, జిల్లాకు రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు.

# దేశ సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

**- సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు పిలుపు**



వివిధ సంఘాలు నేతలు సత్యం, చిన్నారావు, రాంబాబు, టి ప్రసాదు, నిమ్మక అప్పన్న, సుంకయ్య , సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూరు, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** కార్మికుల హక్కుల కోసం ఈ నెల 12 న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు, సిఐటియు కన్వీనర్ పనస రమేష్ పిలుపు నిచ్చారు. స్థానిక నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద కార్మిక సంఘ నేతలు ఆందోళన చేపట్టారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని , అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం,ఉపాధి హామీ రక్షణ కోసం , స్కీమ్ వర్కర్లు కు ఉద్యోగ భద్రతా కల్పిస్తూ కనీస వేతనాలు ఇవ్వాలని అసంఘటిట కార్మికుల కోసం సమగ్ర చట్టం అమలు చేయాలని కోరుతూ సిటు ఆధ్వర్యంలో ఈనెల 12 దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మె విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో

# పీఆర్సీ కమిటీ చైర్మన్ నియమించాలి

**- 29% ఐఆర్ వెంటనే ప్రకటించాలి - యుటీఏఫ్ శ్రీకాకుళం**

**శ్రీకాకుళం/ నరసన్నపేట, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** 2023 జూలై 1 నుంచి అమలు కావలసిన 12వ పిఆర్సి కమిటీని వెంటనే వేయాలని, మూడు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు కమిటీ కూడా వేయకపోవడం వలన ఉద్యోగులు చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని యుటీఏఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ మూర్తి అన్నారు. ఆదివారం యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు లండ బాబూరావు అధ్యక్షతన శ్రీకాకుళం, లో నిర్వహించారు. జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి రిపోర్ట్ ను జిల్లా ప్రధానకార్యదర్శి బి. శ్రీరామమూర్తి ప్రవేశ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధానంగా రెండు పోరాట కార్యక్రమాలుకు పిలుపు నిచ్చిందని వీటిని అమలు చేయాలని కోరారు1. "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం- ఊరిబడిని కాపాడుకుందాం " రాష్ట్రంలో ప్రతీ ఉపాధ్యాయుడు ఆవాస ప్రాంతంలో విద్యార్థుల్ని బడిలో చేర్పించాలి.. బడిబాట విజయవంతం అయ్యేందుకు యుటీఏఫ్ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలి.. గత సంవత్సరం గణంకాలు చూస్తే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గుదల లక్షల్లో ఉందని,ఈ సంవత్సరం దానిని అడ్డుకట్టవేయాలని యుటీఏఫ్ పిలుపునిచ్చింది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సంఖ్య ఈ సంవత్సరం తగ్గితే వేలాది స్కూల్స్ మూతపడడమే కాక ఘననీయంగా ఉపాధ్యాయ పోస్టులు తగ్గనున్నాయి. తద్వారా ప్రభుత్వ విద్యారంగం కుదేలవ్వనున్నది.. పౌండేషనైన ప్రాథమిక విద్యారంగం ప్రమాదంలోకి నెట్టవేయబడనున్నది.. దీనిని ఉపాధ్యాయులు, మేధావులు అడ్డుకట్ట వేయాలి,ప్రతీ ఒక్కరు మన కర్తవ్యంగా ఊరుబడిని కాపాడుకునేందుకు బడిబాట అనే ఉద్యమంలో భాగస్వాములు కావాలని యుటీఏఫ్ రాష్ట్ర కమిటీ మరియు శ్రీకాకుళం జిల్లా యూటీఏఫ్ కార్యవర్గం పిలుపునిస్తోంది. ఆర్థిక సమస్యలు పరిష్కారించాలని.. 12వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియమించాలని,29 శాతం అయ్యార్ ప్రకటించాలని,పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏ లను వెంటనే విడుదల చేయాలని,2004 లో నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్




విధానంలోకి తీసుకురావాలని తదితర సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మరియు మంత్రలకు ప్రాతినిధ్యం చేస్తూన్నామని,ముఖ్యమంత్రి గారికి లక్ష పోస్ట్ కార్డులు పంపుతున్నామని,ఈనెల 11నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం చేయాలని లేని పక్షంలో ఈ నెల 17న వేలాది మంది ఉపాధ్యాయులతో చలో విజయవాడ కార్యక్రమం చేపట్టనున్నామని యుటిఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు యల్. బాబూరావు,బి శ్రీరామమూర్తి తెలిపారు. పై రెండు పోరాటాల్లో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కే వైకుంఠరావు సహాధ్యక్షులు వై ఉమా శంకర్ బి ధనలక్ష్మి కోశాధికారి పి సూర్యప్రకాశరావు కార్యదర్శులు బి రవికుమార్ డి ప్రకాశరావు హెచ్ అన్నాజి జి నారాయణరావు జి సురేష్ ఎస్ జయరాం, డి గణపతి దేవా జి శారద ఎస్ స్వర్ణకుమారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ రవీంద్ర బి తవిటమ్మ రాష్ట్ర కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్ జి కోదండరావు రాష్ట్ర సోషల్ మీడియా సభ్యులు డి ప్రకాశరావు రాష్ట్ర కౌన్సిలర్లు పి అప్పారావు ఎల్ వి చలం ఐక్య ఉపాధ్యాయ బాధ్యులు పి ఉమా భాస్కర్ ఆడిట్ కమిటీ సభ్యులు పి బాబురావు బీ శ్యామ్ కుమార్ , సిపిఎస్ కమిటీ కన్వీనర్ ఎన్ రవి జి శ్రీరామచంద్రమూర్తి అన్ని మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పై ప్రమాదం

**- ఇద్దరు మృతి - ఒకరి పరిస్థితి విషమం - ఐదుగురికి గాయాలు**



**నందిగాం, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** మండలం నరేంద్రపురం పంచాయతీ పాలవలస సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఐదుగురుకి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శనివారం అర్ధరాత్రి హైచర్వ్యాను మరమ్మతులకు గురికాగా వ్యానును రోడ్డుపై నిలుపుచేసి మెకానికర్ను తీసుకురావడానికి వ్యాను డ్రైవర్ టెక్కలి వెళ్లారు. ఇదే సమయంలో ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా సున్నాపురం గ్రామానికి చెందిన వాసిపల్లి దాలయ్యకి పక్షవాతం రాగా ఆయన్ను విశాఖపట్నం తరలించడానికి ఆయన్ను ఎక్కించుకొని ఆయనతో పాటు 7గురు స్కార్పియో కారులో వేగంగా వస్తుండగా స్కార్పియో వాహనం ఆగి ఉన్న వ్యాన్ కు డీ కొట్టడం తో ఈ సంఘటన చోటు చేసుకుంది. స్కార్పియో లో ఉన్న దాలయ్య, వాసిపల్లి మోహినమ్మ అక్కడిక్కడే మృతి చెందగా, దొంక రామారావు, పొలగల వెంకటేష్ బుడ్డ భారతి, వాసిపల్లి నీలాద్రి, వాసిపల్లి ముత్యాలమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాతృలను టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించగా అందులో ముత్యాలమ్మ పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు మృత దేహాలను శవ పంచనామా నిర్వహించి బంధువులకు అప్పజెప్పారు. ఎస్ఐ షేక్ మహమ్మద్ ఆలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## కూటమి ప్రభుత్వముతోనే రజకుల అభివృద్ధి

**- రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము**



**రణస్థలం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆదరణ త్రీ పథకం ద్వారా రజకులకు సాంకేతికతో కూడిన అధునాతనమైన పనిముట్లు అందజేస్తుందని వాటి ద్వారా జీవన విధానం మెరుగుపడుతుందని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కొరసాపూర్ రాము తెలిపారు. విజయనగరం జిల్లా కేంద్రంలో రజకుల పండగ కార్యక్రమానికి రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము ఆయనతోపాటు శ్రీకాకుళం రజక సంఘం అధ్యక్షుడు నౌపడ రామారావు దామర్ సింగ్ మహాలక్ష్మి సురేష్ పెద్దలు పాల్గొన్నారు.

## ఎంపీ కలిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎంపికైన డీఎస్పీ



**రణస్థలం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** గ్రూప్-1లో డీఎస్పీగా ఎంపికైన ఎచ్చెర్ల మండలం, షేర్ మహమ్మద్ పురం గ్రామానికి చెందిన డీసీఎమ్ఎస్ చైర్మన్ అవినాష్ భార్య సంపతిరావు శివనాగగౌరి ఆదివారం విజయనగరం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ వారి దంపతులును శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేసారు.

## హిందూ ధర్మ రక్షణ, పవిత్ర ని కాపాడేది పవన్ కళ్యానే

**- మండల పార్టీ అధ్యక్షులు దొంపాక జయరాజ్**



**కొత్తూరు, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** హిందూ ధర్మ రక్షణ పవిత్ర ను కాపాడే నాయకుడు దేశం లో దీప్యూటీ సియం పవన్ కళ్యాణ్ ఒక్కరే నని కొత్తూరు మండల జనసేన అధ్యక్షులు దొంపాక జయరాజ్ అన్నారు. ఆదివారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటన లో ఈ విధంగా పేర్కొన్నారు.ప్రపంచం లో అత్యంత పవిత్ర మైన పుణ్యక్షేత్రం టిటిడి లడ్డు ప్రసాదం లో కల్తీ నెయ్యి వ్యవహారం లో తప్పు జరగకూడదు అనే కోణం లో ధర్మ రక్షణ కోసం పోరాడే నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఈ రోజు ఎంతో మంది నాయకులు ఓటు బ్యాంక్ పోతుందని ధర్మం కోసం మాట్లాడకుండా తప్పించుకొంటున్నారని ఆయన అన్నారు. కానీ జనసేన పార్టీ దర్మం కోసం నిలబడే పార్టీ అని, ఈ విషయం లో భాధ్యతాయు తం గా వ్యవహారిస్తుందని అన్నారు.యావత్ ప్రపంచ హిందూ సోదరుల కోసం చేస్తున్న ధర్మ యుద్ధమన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన పవన్ కళ్యాణ్ కోసం పనిచేస్తామన్నారు.

## వాడ్రాపల్లి గ్రామ వైసిపి కమిటీ ఎన్నిక పత్రాలను బొడ్డేడ ప్రసాద్ కు అందజేత



**మునగపాక, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీ నూతన కార్యవర్గాన్ని పత్రాలను అనకాపల్లి పార్లమెంట్ వైసిపి కన్వీనర్ బొడ్డేడ ప్రసాద్ కు గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అందజేశారు, అధ్యక్షులుగా మల్ల కనుమ నాయుడు, బీసీ సెల్ అధ్యక్షులుగా పెతకం శెట్టి రామ జోగినాయుడు యూత్ అధ్యక్షులుగా మొల్లేటి రవి, రైతు విభాగం అధ్యక్షులు బొడ్డేడ సత్యనారాయణ, మహిళా కమిటీ అధ్యక్షులు మల్ల చంద్రకళ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే షరీఫ్, విద్యా కమిటీ కోయిలాడ లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ దిమ్మల శివ నియమించినట్లు సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు తెలిపారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల కన్వీనర్ ఆడారి అచ్చయ్య నాయుడు, ఎంపీటీసీ సూరిశెట్టి రాము, సర్పంచులు కర్రి పెద్దఅబ్బాయి, బి శెట్టి గంగప్పలనాయుడు, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికులు సమస్యలు పరిష్కారానికా 12వ తేదీన సమ్మె అందరూ పాల్గొని విజయవంతం చేయండి

**– సిఐటియు మండల కన్వీనర్ కే సోమినాయుడు**




**అచ్చుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** కార్మిక రైతు పేదలు సమస్యలు పరిష్కారానికై పరిష్కారానికే ఫిబ్రవరి 12 తేదీన సమ్మెలో పాల్గొనాలని మడుతూరు గ్రామంలో ర్యాలీ ఈరోజు రైతులు కార్మికులు పేదలను డోర్ టు డోర్ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. సర్పంచ్ ఎంపీటీసీ ఎం సంజీవి, జె నాయుడు లను కరపత్రాలు ఇచ్చి మద్దతు కల్పించాలని కోరడం జరిగింది సిఐటియు మండల కన్వీనర్ కె సోమునాయుడు ఎం రమణ కార్మికులు బి కరుణ పి అరుణ్ జి హరీష్ ఎన్ ప్రవీణ్ ఆర్ సత్యనారాయణ పావని లక్ష్మి రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ చొరవతో గుంతలు పూడ్చివేత



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్ఈజెడ్ కాలనీ నుండి పరిశ్రమలకు వెళ్లే రహదారిలో ఎకోమా టైర్ల పరిశ్రమ సమీపంలో రహదారిపై పడిన పెద్దపెద్ద గుంతలను శనివారం ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో పూడ్చివేత కార్యక్రమం చేపట్టారు. గుంతల వద్ద గ్రావెల్ వేసి జెసిబిలతో లెవెల్ చేయించారు.

# ఫిబ్రవరి 12 సమ్మెతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

**– కార్మిక, రైతు హక్కుల కోసం సీఐటీయూ ఇంటింటా ప్రచారం : సిఐటియు**




**అచ్యుతాపురం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ, రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు హరిపాలెం, తిమ్మరాజుపేట, మడుతూరు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకరరావు ఏపీ రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతులపై వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. రైతులకు, కార్మికులకు నష్టదాయకమైన నల్ల చట్టాలు, లేబర్ కోడ్స్ తీసుకురావడంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం వల్ల శ్రమజీవులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రస్తుత చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు, యాజమాన్యాలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో కార్మికులు, రైతులు, కూలీలు పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. రాము, కౌలు రైతు సంఘం నాయకులు కే. రామసదాశివరావు, జె.వీ.వీ నాయకులు బొడ్డేడ మార్, కె. సోమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో తప్పుగా నమోదు చేయించి వారి పేరుని ఎక్కించుకొని

**– ఉన్నటువంటి భూములను పరిశీలించి నిజమైన హక్కుదారులకు అప్పగించాలని కోరుకుంటూ**

**– తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన ఆవ రాజాం వైస్ సర్పంచ్ పిల్లి సత్తిబాబు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అనకాపల్లిజిల్లా అచ్చుతాపురం మండలం ఆవరాజాం పంచాయితీ జె పి అగ్రహారం కాపురస్తులు అయిన పిల్లి నాగశ్వర రావు కూమారుడు పిల్లి సత్తిబాబు అచ్చుతాపురం తాసిల్దార్కు వ్రాసుకున్న, సమస్యలు విషమం : అవకాపల్లి జిల్లా అచ్చాతాపురం మండలం జె పి అగ్రహారం. కాపురస్తులు అయిన !, బండి అప్పల కొండ కుమారడు బండి అప్పారావు పిల్లి సూరిబాబు కుమారుడు పిల్లి సూరిప్పారావు వీరిద్దరూ యాకస్తులై జగన్ చేయించిన రీ సర్వేలో సర్వేర్ భృదాన్నికి వాలకు లేని భూమిని నాది అని చూపించి సర్వే నంబర్లు 15-3, 15-4 ఎల్ పి నెంబర్ 86 లో 2.83 రెండు ఏకరముల 80 మూడు సెంట్లు భూ ని కలిసి వారిద్దరు బండి అప్పారావు పేరున రికార్డులో నమోదు చేయించారు బండి అప్పారావు ఖాతా నెం 49 గా నమోదు చేయించారు. కావున ఈ నమోదైన ఈ సర్వే నంబర్లు పేర్లు పరిశీలించి స్థానిక తాసిల్దార్ వరహాలు రావుకు వింత పత్రాలు చేసిన అవరాజాం వైస్ సర్పంచ్ పిల్లి సత్తిబాబు వెంటనే ఈ పేర్లను తొలగించి నిజమైన వారి పేరుని నమోదు చేసి ఎటువంటి గొడవలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు రికార్డ్ లో ఉన్నది కావున దయుంచి తప్పుడు రాకార్డులను సరి చేసి తప్పుగా చేయించి కున్న వారిపై తగుచర్యలు తీసు కుంటారని తెలియపరిచారు.

## తిరుమల లడ్డుపై కూటమి నాయకుల అసత్య ప్రచారాలు మానుకోవాలి

**– బొడ్డేడ ప్రసాద్**



**మునగపాక, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో వైసీపీ బొడ్డేడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అనకాపల్లి పార్లమెంటు వైసీపీ సమన్వయకర్త, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ తిరుమల ప్రసాదం లడ్డు తయారీకి వాడే నెయ్యిలో జంతువుల,పంది కొవ్వు, గొడ్డు మాంసం కలిసిందని తప్పుడు ఆరోపణలు చేసి తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రతిష్టను కోట్లాదిమంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన చంద్రబాబు తన దుర్మార్గపు ఆలోచనలను ఇంకా విడిచి పెట్టడం లేదని, నీచ రాజకీయాలకు దేవుడి పేరు వినియోగించడం మానుకోవాలని, దేశంలోనే ప్రతిష్టాత్మమైన ఎన్ డి ఆర్ ఐ, ఎన్, డిడి బి, ల్యాబ్ లో లడ్డులో కల్తీ లేదని చెప్పడంతో ప్రజలు, కోట్ల మంది వెంకటేశ్వర స్వామి భక్తులు కూటమి ప్రభుత్వాన్ని చేదరించుకున్నారు, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఈ విషయంపై సుప్రీంకోర్టు తిరుపతి లడ్డు విషయంపై ఎటువంటి అసత్య ప్రకటనలు చేయరాదని ఆదేశించారని, కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు కాండ్రేగుల నూకరాజు, బీసెట్టి గంగ అప్పలనాయుడు, కర్రీ పెద్దఅబ్బాయి, మండల కన్వీనర్ ఆడారి అచ్చయ్య నాయుడు, ఎంపీటీసీ సూరిశెట్టి రాము, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ మండలంలో వైసిపి పార్టీ బలోపేతానికి ఏర్పాట్లు



**పరవాడ, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలో వైసిపి పార్టీ బలోపేతానికి ఏర్పాట్లులో భాగంగా పరవాడ గ్రామంలో గ్రామ పార్టీ మరియు అనుబంధ విభాగాల నిర్మాణ సమీక్ష నిర్వహించిన సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్, నియోజకవర్గ పరిశీలికులు దంతులూరి దిలీప్ కుమార్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు , పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మండల ప్రధాన కార్యదర్శి పైల రాధ కృష్ణ, మండల కార్యదర్శి బత్తి అప్పారావు, వై.సి.పి నాయకులు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మండలంలో సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అచ్చుతాపురం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** కలగనున్నట్లు అనకాపల్లి జిల్లా ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్స్ ఈఈ కె. రాజశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అచ్యుతాపురం సబ్ స్టేషన్ పరిధిలో గల భవానీ స్కూల్ ఏరియాన, మోసయ్యపేట, అనకాపల్లి రోడ్, చోడపల్లి, రామాలయం ఏరియా ఎస్ఎస్06, గొల్లలపాలెం ఎస్ఎస్07 గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్



**అరకులోయ, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. ఎండపల్లివలస రైల్వే స్టేషన్ ప్రాంగణంలో డ్రైవర్లతో ఆయన ఆదివారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత మోటార్ ట్రాన్స్పోర్ట్ రంగంలో సుమారు నాలుగు కోట్ల మంది ఉపాధి పొందుతున్నారన్నారు. డ్రైవర్లు,వనర్ కమ్ డ్రైవర్, ఆటో,టాక్సీ,మెకానిక్,లారీ, ట్రక్ గూడ్స్ ఉపాధి పొందుతున్నారని,అయితే నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి,ఎన్ డిఏ కూటమి పరిపాలన వచ్చిన తర్వాత మోటార్ కార్మికులపై తీవ్రమైన భారం మోపుతోందని ఆయన విమర్శించారు.మోటార్ వెహికల్ సవరణ చట్టం 2023 తీసుకొచ్చి కార్మికులకు తీవ్ర నష్టం కలిగించిందని ఆయన వివరించారు.అంతేకాకుండా మన దేశ మార్కెట్లో పలు విదేశీ సంస్థలను అనుమతించడం వలన స్వయం ఉపాధి పొందుతున్న ఆటో, టాక్సీ వంటి కార్మికులు ఉపాధికి నష్టం కలిగిందన్నారు.ఇటువంటి పరిస్థితులు నెలకొని ఉన్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులకు తీవ్రమైన నష్టం కలిగించిందని,ఈ లేబర్ కోడ్స్ వల్ల కార్మిక హక్కులు రద్దు అవుతున్నాయని ఆయన తెలిపారు.ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి రక్షణగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈనెల 12వ తేదీ గురువారం తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో మోటార్ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వి. ఉమామహేశ్వర రావు కోరారు.ఈసమావేశంలో వాయుపుత్ర మోటార్ యూనియన్ నాయకులు నాగార్జున,గిరి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు నుండి విజయవాడ కు ఎక్స్‌ప్రెస్ సర్వీస్

**– మూడు సంవత్సరాల తర్వాత మళ్ళీ మోక్షం**



**కొత్తూరు, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రం నుండి ఆర్టీసీ అధికారులు విజయవాడ కు ఎక్స్‌ప్రెస్ సర్వీస్ శనివారం సాయంత్రం ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు.ప్రతి రోజు సాయంత్రం 7గంటలకు కొత్తూరు లో బయలు దేరుతుందని ఆర్టీసీ వెల్లడించింది. మూడేళ్ల క్రిందట నిలిపివేసిన విజయవాడ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ మళ్ళీ పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, కంట్రోలర్ జంక వెంకటరావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామాగా అనకాపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** అభివృద్ధికి చిరునామాగా అనకాపల్లి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతారని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. ఆదివారం అనకాపల్లి మండలం పలు గ్రామాల్లో సుమారు 1 కోట్ల 36 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం భారీ పరిశ్రమలకు పెద్దపీట వేస్తోందని, పోలవరం ఎడమ కాలువ తాళ్లపాలెం వరకు త్వరలో నీరు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి త్వరలో పూర్తి చేస్తాం ఉన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పల్లె బాటలన్నీ నేడు కొత్త రూపును సంత రించుకుంటున్నాయన్నారు. పంచాయతీరాజ్ శాఖ కుంచంగి గ్రామంలో అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణం 27 లక్షల రూపాయలతో పనులు చేపట్టుట జరుగుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయి. రొంగలవానిపాలెం గ్రామంలో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం 32 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. కూండ్రం గ్రామంలో 77 లక్షల రూపాయలతో పలు గ్రామంలో అంతర్గత రోడ్లు, నూతన పంచాయతీ కార్యాలయం అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చి కోర రాము , జనసేన మండల పార్టీ నాయకులు చదరం నాగేశ్వరరావు , టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బాబి , కొండ్రం సర్పంచ్ నందవరపు రాము, పంచాయతీరాజ్ డి ఈ వేణుగోపాల్, ఎంపీడీవో ఆశాజ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ వెలుగు, ఎన్ఆర్జిఎస్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యురేకా సైన్స్ ఎక్స్పో ను విజయవంతం చేయండి

**– జెవివి రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పిలుపు**




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం యుటిఎఫ్ భవన్లో జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సమావేశం గొంటి గిరిధర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మకతను పెంపొందించేందుకు, రేపటి శాస్త్రవేత్తలను తయారు చేసేందుకు జనవిజ్ఞాన వేదిక యురేకా సైన్స్ ఎక్స్పో 2026 ను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. యురేకా సైన్స్ ఎక్స్పో విజయవంతానికి విద్యాశాఖ అధికారులు హెడ్మాస్టర్లు సైన్సు టీచర్ల ఫోరంలు, సైన్స్ ఉపాధ్యాయులు, సైన్స్ విద్యాభిమానులు కృషి చేయవలసిందిగా కోరారు.జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పిలి కామేశ్వరరావు మాట్లాడుతూ ఫిబ్రవరి నెల సైన్సు మాసంగా గుర్తించి శాస్త్రీయ దృక్పథ క్యాంపెయిన్ ఫిబ్రవరి 28 వరకు నిర్వహించాల్సిందిగా పిలుపునిచ్చారు. పర్యావరణవేత్త పొన్నాడ రవికుమార్ హాజరై పర్యావరణ సమస్యల పరిష్కారం కోసం జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. పర్యావరణ పరిరక్షణ కోసం తను కూడా జన విజ్ఞాన వేదికతో కలిసి పనిచేస్తానని హామీని ఇచ్చారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు సామ సంజీవరావు, జిల్లా కార్యదర్శి యురేకా సైన్స్ ఎక్స్పో జిల్లా కన్వీనర్ పూజారి గోవిందరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పొట్నూరు జగదీశ్వరరావు, చమళ్ళ కృష్ణారావు, ఆగతమూడి వాసుదేవరావు తదితరులు చర్చలో పాల్గొని విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, స్వావలంబన కోసం, మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జనవిజ్ఞాన వేదిక భవిష్యత్తు కర్తవ్యాల రూప కల్పన చర్చలలో భాగస్వామ్యం అయ్యారు.యురేకా సైన్స్ ఎక్స్పో కరపత్రాన్ని జనవిజ్ఞాన వేదిక నాయకత్వం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా నాయకత్వంతో కలిసి ఆవిష్కరించి విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లండ బాబురావు, బమ్మిడి శ్రీరామ్మూర్తి, జిల్లా నాయకులు కోరాడ వైకుంఠరావు, బీ ధనలక్ష్మి, ఎండ ఉమాశంకర్, పి సూర్య ప్రకాష్,చౌదరి రవీంద్ర,బి తవిటమ్మ, పొందూరు అప్పారావు, దండు ప్రకాష్, సూర స్వర్ణకుమారి, జి శారద, గొంటి సురేష్,బి రవికుమార్,హనుమంతు అన్నాజీ రావు, గొండు నారాయణ,గణపతి దేవ, ఎస్ జయరాం, జి కోదండ రావు, ఎల్. వి చలం,ఉమా భాస్కర్, ఎన్ రవి, పి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



**అరకులోయ, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగంకు ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ (యుటిఎఫ్) ఆదివారం వినతి పత్రం సమర్పించింది. ఎమ్మెల్యేను తన నివాస గృహంలో అల్లూరి సీతారామరాజు జిల్లా యుటిఎఫ్ నాయకులు చిట్టిబాబు, కిల్లో. రఘునాథ్, శెట్టి. నారాయణ, ఎం. బాబురావు, జె. రాజకుమార్, పి. శాంతకుమారి, ఎస్. కన్నయ్య, పుడిగి. దేవుడు,ఎం. పార్వతి స్వయంగా కలిసి వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు ప్రభుత్వం ఆర్థికంగా బకాయిపడిన సొమ్మును వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా 12 వ వేతన సవరణ కమిటీని నియమించి ఐఆర్ ని ప్రకటించే విధంగా, ఈనెల 11వ తేదీ బుధవారం నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలన్నారు.గత వేతన సవరణ కమిటీ యొక్క కాల వ్యవధి 2023వ సంవత్సరం జూన్ నెలతో ముగిసిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.ఇంకా మూడు విడతల కరువు భత్యశీ డిఎ ఉద్యోగులకు ప్రభుత్వం బకాయి పడి ఉందని,ఇటీవల ఉద్యోగుల ఆర్థిక బకాయిలు ప్రభుత్వం కొంత చెల్లించినప్పటికీ ఇంకా ప్రభుత్వశీ 30 వేల కోట్ల రూపాయిల బకాయిలు చెల్లించాల్సి ఉందని వారు వివరించారు.అదేవిధంగా 2024 వ సంవత్సరం నుచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు గ్రాట్యుటీ సరెండర్ లీవ్ ల డబ్బులు ప్రభుత్వం చెల్లించడం లేదని వారు వాపోయారు. సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ పథకాన్ని వర్తింప చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా కేంద్రం విడుదల చేసిన మెమో 57 ప్రకారం 11,500 మంది ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని యుటిఎఫ్ అల్లూరి జిల్లా నాయకులు చిట్టిబాబు, కిల్లో. రఘునాథ్, శెట్టి. నారాయణ, ఎం. పార్వతి, పుడిగి. దేముడు, ఎస్. కన్నయ్య, పి.శాంతకుమారి, ఎం. బాబురావు, జె. రాజకుమార్ విజ్ఞప్తి చేశారు. ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు నుంచి వినతి పత్రం అందుకున్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అసెంబ్లీ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రస్తావిస్తూ ఆ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అప్పయ్యదొర గారి ఆశయాలు కొనసాగిద్దాం

**– నందిగాంలో అప్పయ్యదొర జయంతి వేడుకలు**



**నందిగాం, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** దివంగత నేత,మాజీ ఎమ్మెల్యే , మాజీ ఏం.పి హనుమంతు అప్పయ్యదొర గారి 91వ జయంతి వేడుకలు ఆదివారం నందిగాం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అప్పయ్యదొర గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ అప్పయ్యదొర నియోజకవర్గానికి చేసిన సేవలనుకోనియాడుతూ అప్పయ్యదొర ఆశయాలను ప్రతిఒక్కరు కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందిగాం మండలంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీపీలు,మండల అనుబంధ విభాగాల నాయకులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మా భూములు జోలికి రావద్దు అని దళిత రైతులు ఆవేదన



**యలమంచిలి, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** ఏళ్ళకాలంగా తమ సాగులో ఉన్న భూముల జోలికి అధికారులు రావద్దు అంటూ మండ లంలోని పంచదార్ల గ్రామానికి చెందిన దళిత రైతులు శనివారం కూడా తమ భూములు వద్ద నిరశన కార్యక్రమాన్ని నిర్వహించారు. దళిత రైతులు చేస్తున్న నిరశన కార్యక్రమానికి సిపిఎం మండల నాయకులు జి. దేముడునాయుడు, చందక రామ్మృకృ స్థలు తమ మద్దతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 48 సంవత్సరాలుగా రైతుల సాగులో ఉన్న మని మా జీవనాధారమైన భూములను అన్యాయంగా తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తుండం అన్యాయమన్నారు. ప్రజా ప్రయోజనాలు కోసం ప్రభుత్వానికి భూమి అవసరమైతే 2013 భూసేకరణ చట్టప్రకారం సాగులో ఉన్న భూముల రైతులకు నష్ట పరిహారం చెల్లించి భూములను తీసుకోవాలని, భయపెట్టి, భయాభ్రాంతులకు గురించి రైతుల భూములను తీసుకోవడానికి ప్రయత్నాలు చేయడం అధికారులకు తగదని ఆరోపించారు. రైతులకు అన్ని విధాల న్యాయం చేసిన తరువాతే రైతుల భూములు జోలికి రావాలని లేకుండా దళిత రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సిపిఎం నాయకులు దేముడునాయుడు, రామకృష్ణలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత రైతులు పాల్గొన్నారు.

## 1987 సం టెన్త్ క్లాస్ పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలక



**మునగపాక, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలంలో అరబుపాలెం గ్రామంలో ఆదివారం 1987 సంవత్సరం పదో తరగతి మునగపాక హైస్కూల్లో చదువుకున్న పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయక శ్రీ ముసలి తల్లి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు, కలిసిన విద్యార్థుల కుటుంబ యోగక్షేమాలు, అడిగి తెలుసుకున్నారు, పిల్లలు ఎంత చదువుతున్నారు, ఏం చేస్తున్నారు, కుటుంబ యోగ క్షేమాలను అడిగి ఒకరు నొకరు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో బుద్ధ మహాలక్ష్మి నాయుడు, వెలగ జగదీష్, దాడి రమణబాబు, శరగడం సీతారాం, కాండ్రేగుల గోపి, బొడ్డేడ వెంకట సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వాడ్రాపల్లిలో ఘనంగా మరిడి తల్లి పండగ మహోత్సవం

**మునగపాక, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు, అప్పికొండ వాని పాలెం, కుంచ వానిపాలెం, నాగవరం, వాడ్రాపల్లి, గ్రామాల ఇలవేల్పు అయినా శ్రీ మరిడి తల్లి అమ్మవారి ఆలయమునకు ఉదయం వేకువ జామున నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు,పెతకం శెట్టి రామజొగి నాయుడు,కొయలాడ దశావతారం, మల్ల కనుమ నాయుడు, మల్ల నర్సింగరావు, సూరిశెట్టి శివాజీ (జనసేన), మల్ల శేషు. మల్ల సంజీవరావు, ఆడారి బాలాజీ, సూరిశెట్టి శివాజీ, సూరిశెట్టి రాము, మల్ల శంకరు, మల్ల ప్రసాదు, మల్ల మల్లయ్య నాయుడు, తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ముసలి తల్లి అమ్మవారికి పావు తులం బంగారం బహుకరణ



**మునగపాక, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలో అరబుపాలెం గ్రామంలో ప్రసిద్ధి చెందిన, శ్రీ ముసిలి తల్లి అమ్మవారికి కాండ్రేగుల ధార్మిక నాయుడు, మధు, ఆదివారం పావు తులం బంగారం, సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ కోయిలాడ గంగాధర్, కు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే అమ్మవారుగా శ్రీ ముసలి తల్లి అమ్మవారు ప్రసిద్ధి చెందారని, ఉత్తరాంధ్ర కే మా అరబుపాలెం గ్రామం పేరు ప్రతిష్టలు పెరిగాయని అని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లంబా అప్పారావు, ఆడారి కూర్మా రావు, యోగి, బొడ్డేడ, ఆడారి బ్రదర్స్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో సిసి రోడ్డు ప్రారంభం

– ఆడారి దానకర్ణ



మునగపాక, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్: మండలంలో అరబుపాలెం వెళ్లేదారిలో మునగపాక దరి గ్రామంలో ఆడారి దానయ్య సోలేరమ్మ ఆశీస్సులతో ఆడారి దానకర్ణ సొంత నిధులతో. 55000 రూపాయలు తో అరబుపాలెం రోడ్డు నుండి ఆడారి దానయ్య కల్లాల వద్దకు గట్టుమార్గం సిసి రోడ్డు ఆదివారం ప్రారంభించారు ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం,వీరాంజనేయ మూల సంఘం రైతులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా నెహ్రూ పరస.!

**విమాడుగుల, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం కస్పాజగన్నాధపురం లో భారత దేశ ప్రథమ ప్రధాని దివంగత జవహర్లాల్ నెహ్రూ పరస ఉత్సాహంగా జరుగుతోంది.ప్రతి ఏటా ఫిబ్రవరి 8 న ఇక్కడ ఈ నేతను స్మరించుకుంటూ ప్రత్యేక తీర్థం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.దీనిలో భాగంగా స్థానిక మదర్ థెరిస్సా టాలెంట్ యూత్ ఆధ్వర్యంలో యువజనులు, విద్యార్థులు ఆ మహానేత కు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.భావిభారతానికి వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని పిల్లల కు సాయంత్రం వివిధ పోటీలను నిర్వహించనున్నారు.స్థానిక ప్రతినిధులు రాపేటి గోవింద,కాళ్ల అప్పలనాయుడు,కాళ్ల అమ్మ తల్లి నాయుడు,ఆడారి చిన్నారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.దీనికి ముందు చిన్నారులు దేశభక్తి గేయాలను ఆలపించారు.నివాశితులు పలువురు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## డ్వాక్రా మహిళలను అక్షరాసులుగా తీర్చిదిద్దాలి



**మునగపాక, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపిఎం బాలరాజు ఆధ్వర్యంలో గ్రామ సంఘాల సహాయకులకు డిఆర్ డి ఎ అనకాపల్లి నుండీ వచ్చిన. డీపీఎం ఐబీ వెంకటరమణ, వివో ఏ లకు మొబైల్ బుక్ కీపింగ్, సంఘాల పని తీరు, మన డబ్బులు మన లెక్కలు యాఫ్ పై శిక్షణ కార్యక్రమం , ఈ నారీ మరియు సి ఆర్ పి లను గ్రామ సంఘాలలో బలోపేతం చేసుకోవాలని తెలియజేయడంజరిగింది, అలాగే మండల ఎంపీడీఓ ఎం ఉషారణి హాజరయి మండలంలో అక్షరాంధ్రా కార్యక్రమం వచ్చింది, సంఘాలలో చదువు లేని మహిళలకు చదవడం రాయడం సంతకాలు నేర్పించాలని వాలంటరీ టీచర్ లకు వివో ఏ లు సహయ సహకారం అందించి ఈ అక్షరాంధ్ర కార్యక్రమం విజయవంతం చెయ్యాలని గ్రామ సంఘాల సహాయకులకు తెలియజేయడం జరిగింది, ఈ సమావేశానికి, సి సి లు మట్టదినాయుడు, వేణు, నాగమణి, అకౌంటెంట్ త్రివేణి, వివోఏలు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో వైభవంగా దుర్గా మల్లేశ్వరి అమ్మవారి వార్షికోత్సవాలు

**– 108 అష్టోత్తర కలశాభిషేకంలో పాల్గొన్న కౌన్సిలర్ చింతకాయల పద్మావతి**



**నర్సీపట్నం, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పట్టణంలోని శ్రీ శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామి వారి దేవస్థానంలో 36వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున అమ్మవారికి నిర్వహించిన 108 అష్టోత్తర కలశాభిషేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, స్థానిక కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తొలి కలశంతో అభిషేకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. శనివారం ప్రారంభమైన ఈ వేడుకల్లో భాగంగా ఇప్పటికే విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, ధ్వజారోహణ వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ అభిషేక మహోత్సవంలో ఆలయ చైర్మన్ నాగేంద్ర రాజు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు లోకకల్యాణార్థం "శివపార్వతుల కల్యాణ మహోత్సవం" కన్నులపండువగా జరగనుంది అని తెలిపారు. అలాగే సోమవారం ఫిబ్రవరి 9 మధ్యాహ్నం 12 గంటలకు ఆర్.టి.సి. కాంప్లెక్స్ ఆవరణలో అన్నప్రసాద వితరణ, రాత్రి 7 గంటలకు అమ్మవారికి "శ్రీ పుష్పయాగం" (ఊయల సేవ) నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరారు.

# కూటమి పాలనలో అభివృద్ధికి బ్రేకులు

**– బాధ్యత మరచిన అధికారులు**



**పాతపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వేదికగా జరిగిన పాతపట్నం మండల సర్వసభ్య సమావేశం ఆదివారం వాడివేడిగా సాగింది. ఎంపీడీవో హెచ్.వి. రమణమూర్తి పర్యవేక్షణలో వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ప్రజాప్రతినిధులు అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. అభివృద్ధి పనుల్లో జాప్యం, గత తీర్మానాల అమలుపై అధికారులను నిలదీయడంతో సభలో ఉత్కంఠ నెలకొంది. సమావేశం ప్రారంభమైన వెంటనే వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. అయితే, ఈ నివేదికలపై సర్పంచులు, ఎంపీటీసీలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత సమావేశాల్లో తీసుకున్న తీర్మానాలు ఏమయ్యాయి అవి కేవలం కాగితాలకే పరిమితమా అంటూ అధికారులను సూటిగా ప్రశ్నించారు. సమావేశాలు కేవలం మాటలకే పరిమితమవుతున్నాయని, క్షేత్రస్థాయిలో అభివృద్ధి కొనచూపు కూడా కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో యంత్రాంగం వైఫల్యం చెందుతోందని ధ్వజమెత్తారు. ముఖ్యంగా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, గ్రామాలలోని తాగునీటి సమస్యపై సభలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఎండలు ముదరకముందే మంచినీటి పథకాలకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. డ్రైనేజీ కాలువల పూడికతీత, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను హెచ్చరించారు. సభాధ్యక్షుడు వైస్ ఎంపీపీ ప్రదీప్ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తోందని ఆరోపించారు. అధికారులు కేవలం నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా ప్రజలకు అందాల్సిన సేవలు ఆగకూడదని, ఇకనైనా చిత్తశుద్ధితో పనిచేసి సామాన్య ప్రజలకు మేలు చేకూర్చాలని అధికారులకు హితవు పలికారు. తహసీల్దార్ ఎన్ ప్రసాద్, ఎంపీడీవో మాట్లాడుతూ అధికారులందరూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే పనిచేస్తున్నారని, కొన్ని సాంకేతిక కారణాల వల్ల పనులు ఆలస్యం కావొచ్చని వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, నోడల్ ఆఫీసర్ కృష్ణారావు, ఏపీవో సురేష్, ఏవో సింహాచలం, ఏపీఎం రవిరాజుతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల వినతి పత్రాల స్వీకరించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలంలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక అనకాపల్లి నియోజకవర్గ ప్రజల మరియు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను ఎమ్మెల్యే కొణతాల స్వీకరించారు. ప్రజల సమస్యలను విన్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ప్రజలకు మరియు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

# పాత్రికేయులు పాత్రికేయ వృత్తికే వన్నె తేవాలి

- ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బెందాళం అశోక్
- పాత్రికేయ వృత్తిలో పాత్రికేయుడు ఎప్పుడూవిద్యార్థే
- సిఆర్ మీడియా అధ్యక్షులు ఆలపాటి సురేష్ కుమార్



**శ్రీకాకుళం / సోంపేట, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** పాత్రికేయులు పాత్రికేయ వృత్తికే వన్నె తేవాలని ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బెందాళం అశోక్ ఉద్బోధించారు. సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సోంపేటలోని విబిఆర్ ఫంక్షన్ హాల్ లో ఫిబ్రవరి 8, 9 తేదీల్లో జరుగనున్న జిల్లా గ్రామీణ విలేఖరుల పునశ్చరణ తరగతులను ఆదివారం సిఆర్ మీడియా అధ్యక్షులు ఆలపాటి సురేష్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసన సభ్యులు బెందాళం అశోక్ మాట్లాడుతూ పాత్రికేయుల బాధ్యతలను గుర్తుచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల భావాలను సమాజానికి తెలియజేసేవన్నారు. పత్రికా సమాచారంతో స్వాతంత్ర్యద్యోమం మరింత బలోపేతమయిందన్నారు. వ్యవస్థలో ఉన్న లోపాలను చూపాలన్నారు. వ్యక్తిగత దూషణలకు పోరాదన్నారు. పాత్రికేయ వృత్తికి న్యాయం చేయాలని చెప్పారు. పత్రికలు తరచు చదువుతూ ఉంటే మరింత మేధాశక్తి పెరుగుతోందని, వార్తలు ఎలా వ్రాయాలో తెలుస్తోందన్నారు. పాత్రికేయులు బాధ్యత గుర్తెరిగి పాత్రికేయ వృత్తికే వన్నె తేవాలన్నారు. సిఆర్ మీడియా అధ్యక్షులు ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ పాత్రికేయులకు పునశ్చరణ తరగతుల నిర్వహించడమే ప్రెస్ అకాడమీ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఉన్న మీడియా విస్తృతి ఎక్కడా లేదన్నారు. జర్నలిజంపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఉద్బోధించారు. పాత్రికేయ రంగంలో ఎంత అనుభవం ఉన్నా, విద్యార్థిగానే ఉండాలన్నారు. తాను ఇప్పటికీ నేర్చుకుంటూనే ఉన్నట్లు వివరించారు. నేర్చుకోవడమనేది జీవితంలో ఒక భాగంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతీ రోజు దినపత్రికలు చదువుతూ ఉండాలని చెప్పారు. పుస్తకాలు చదవాలన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ లోనే పత్రికా స్వేచ్ఛ ఉందన్నారు. ఎవరి హక్కులకు భంగం కలిగించ కూడదన్నారు. ప్రజలకు ఉపయోగపడే వార్తలను తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, ప్రజల స్వేచ్ఛలను ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తుంటాయి, పోతుంటాయని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిన్స్ ఎంత గొప్పదైనా మనకు లోబడి ఉంటుందన్నారు. సోంపేట మండలం పరిషత్ అధ్యక్షులు దాసు మాట్లాడుతూ ఉద్దానం కిడ్నీ వ్యాధి గూర్చి ప్రపంచానికి చాటి చెప్పిన పాత్రికేయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నో సమస్యలు వెలుగులోకి తెచ్చేది పాత్రికేయులన్నారు. తెలుగు ఆర్టిఫిషియల్ ఇంటిలిన్స్ కృత్రిమ మేధా పై సీనియర్ జర్నలిస్ట్ ట్రైనర్ విజయ్ కుమార్ కుర్రా మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గ్రామీణ జర్నలిజం ఎఐ తో నమ్మకమైన కొత్త దారి తెలుస్తుందన్నారు. వృత్తి నైపుణ్యాభివృద్ధి చేసుకోవాలన్నారు. మెరుగైన నాణ్యతాప్రమాణాలను మెరుగుపరచుకోవాలని వివరించారు. శ్రీకాకుళం సామాజిక వాస్తవం వ్యవసాయం ఆధారిత జీవం, జీడి ప్రాసెసింగ్, రైల్వే అభివృద్ధి, మార్పు గురించి అవగాహన, నిధుల వాస్తవం, జర్నలిస్టు ఎందుకు ముఖ్యం, ప్రస్తుత నైపుణ్య లోటులు, సానుకూల పరిష్కారం, సమస్యల రిపోర్టింగ్ లో లోటు, సీనియర్ల నుండి నేర్చుకోవలసినవి, తదితర అంశాలపై వివరించారు. ఎఐతో కలిగే ఉపయోగాలు, నష్టాలపై తెలిపారు. క్రైం న్యూస్ పై ఆర్.టివి. బ్యూరో చీఫ్ రామచంద్రరావు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు వృత్తి నైపుణ్యాన్ని వృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామీణ విలేఖరులు మరింత నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతోనే సోంపేటలో పునశ్చరణ తరగతులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేయుచున్న విలేఖరులు అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని కలిగి ఉంటారని చెప్పారు. క్రైం రిపోర్టింగ్ వార్త ఎంత త్వరగా ఇస్తే ఆ మీడియాకు అంత ఇమేజ్ ఉంటుందని పేర్కొన్నారు. రిపోర్టింగ్ విజయవంతం అవ్వాలంటే గ్రౌండ్ రిపోర్టింగ్ ముఖ్యమన్నారు. సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పై వివరించారు. దొంగతనాలు, పోక్సో చట్టాలపై పాటించాల్సిన జాగ్రతల గూర్చి వివరించారు. నేరాలకు సంబంధించిన అంశాలపై పోలీసు అధికారులతోను చర్చించాలన్నారు. అక్రమ సంబంధాల గూర్చి వ్రాసినపుడు నిజాలు తెలుసుకోవాలని చెప్పారు. లక్ట్రానిక్ మీడియా నుండి ఈ టీవి బ్యూరో చీఫ్ కూర్మరాజు ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టింగ్ పై మాట్లాడుతూ చూస్తున్న దృష్యాలపై మనకు నమ్మకం కలుగుతుందన్నారు. రిపోర్టింగ్ లో సంతృప్తి ఉంటుందని చెప్పారు. రిపోర్టింగ్ లో నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ప్రాధాన్యతను తెలుసుకొని ముందుగా బ్రేకింగ్ న్యూస్ ఇస్తే ప్రజలకు తెలుస్తోందన్నారు. మనం ఇష్ట పడే సబ్జెక్టును ప్రతీ రోజు చదువుకుంటే పత్రికా భాష తెలుస్తుందన్నారు. మనం ప్రజంట్ చేసే భాషను ప్రజలకు అర్ధవంతంగా ఉంటే ప్రజలు అంత భాగా స్వీకరిస్తారన్నారు. రిపోర్టింగ్ లో చేయాల్సిన, చేయకూడని పనులు గూర్చి వివరించారు. ఎలక్ట్రానిక్ మీడియాలో వేగం, విశ్వసనీయత ఉండాలన్నారు. స్క్రోలింగ్ ఇచ్చేటప్పుడు చాలా జాగ్రత్తగా ఒకటికి రెండు సార్లు కన్ఫర్మేషన్ చేసుకోవాలని చెప్పారు. ప్రమాదాలు జరిగినప్పుడు ముందుగా రిపోర్టర్ జాగ్రత్తలు తీసుకొని సంఘటన దగ్గరకు వెళ్లాలన్నారు. మన ప్రాంతాల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి వార్తలు ఇవ్వాలన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎపిఈఎంజెఎ డైరీ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, సిఆర్ అకాడమీ కార్యదర్శి వి. మణిరాం, డిఐపిఆర్ఓ కమ్మినాన చెన్నకేశవరావు, సీనియర్ పాత్రికేయులు బొడ్డుపల్లి రాజగోపాలరావు, ఎపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు సిహెచ్ జగదీష్ కార్యదర్శి సనపల రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి రాజు, గ్రామీణ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పయ్య దొర ఆశయాలు అనుసరణీయం

**: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** దివంగత నేత మాజీ పార్లమెంట్ సభ్యులు హనుమంతు అప్పయ్య దొర ఆశయాలు ప్రతీ ఒక్కరికి అనుసరణీయం అని,విలువలతో కూడిన రాజకీయాలు చేయడం ఆయనకే చెల్లునని, శ్రీకాకుళం జిల్లా ప్రజలలో ఆయనకు ప్రత్యేక స్తానం ఉందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆయనను కొనియాడారు.ఆదివారం హనుమంతు అప్పయ్య దొర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలాస కాశీబుగ్గ కెటి రోడ్డు లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస, మోళియాపుట్టి, వజ్రపుకొత్తూరు, నందిగాం మండలాలకు సాగునీరు, పలాస కాశీబుగ్గ జంట పట్టణాలకు తాగునీరు అందించాలని ముందు చూపుతో ఆఫ్ షోర్ రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.పలాస లో నెలకొన్న సమస్యలతో పాటు దేశ సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావించారన్నారు.ఆయన ఆశయాలను ప్రతీ ఒక్కరు కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పి విఠల్ రావు లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ,గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్,మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్ గుప్తా,బడ్డ నాగరాజు, చంద్రశేఖర్ త్యాడి తదితరులు పాల్గొన్నారు.ఆలాగే రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో స్థానిక వైసీపీ నేతలతో కూడి అప్పయ్య దొర జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆఫ్ షోర్ రిజర్వాయర్ తోపాటు బెండి గేటు, కాశీబుగ్గ ఫ్లైఓవర్ వంతెనలు నిర్మాణాలకు ఆయన అంకురార్పణ చేశారని అన్నారు.అయితే బెండి గేటు ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణం పూర్తి అయి వాడుకలోకి వచ్చిందని అన్నారు.త్వరలోనే కాశీబుగ్గ ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణం కూడా పూర్తి కాబోతోందని అన్నారు.కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శిష్టు గోపి, బమ్మిడి దుర్యోధనరావు పాలిన శ్రావణి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత గారా ప్రసాద్ జన్మదిన వేడుకలు



**పాయకరావుపేట, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ అధినేత గారా ప్రసాద్ జన్మదిన వేడుకలు పాయకరావుపేట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు పెదపాటి మేఘరంజన్,ఇంజరపు సూరిబాబు,ఇంజరపు నరసింహమూర్తి,ముక్కుడపల్లి నాగరాజు,గుల్లా నాగు తదితరులు గారా ప్రసాద్ ను పూలదండలు శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎసిడిఎస్ ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో ప్రతిజ్ఞ



**విమాడుగుల, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో మాడుగుల బస్టాండ్ దగ్గర ఐసిడిఎస్‌పిఓజి ఎర్రయ్యమ్మ ఆధ్వర్యంలో చీడికాడ మాడుగుల అంగన్వాడీ టీచర్స్ సూపర్వైజర్స్ మాడుగుల బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ జి. ఎర్రయ్యమ్మ మాట్లాడుతూ బాల్యవహాలను నిషేధించాలని వాటిని ఎవరు ప్రోత్సహించకూడదని బాల్య వివాహాలు వలన ఎన్నో అనర్ధాలకు దారి తీస్తాయని 18 సంవత్సరాలు నిండకుండా అమ్మాయికి పెళ్లి చేయకూడదని అదే విధంగా 21 సంవత్సరం నిండకుండా అబ్బాయిలకు పెళ్లి చేయకూడదని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం



**మునగపాక, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలో తోటాడ గ్రామంలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి నూతన ఆలయం ప్రాంగణంలో గ్రీన్ క్లబ్ (అనకాపల్లి) కొణతల ఫణిభూషణ్ శ్రీధర్ వారి ఆధ్వర్యంలో మరియు రెండు గ్రామాల ఆలయ కమిటీ మరియు సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు పర్యవేక్షణలో ఆదివారం మొక్కలు నాటడం జరిగినది, ఈ కార్యక్రమలలో రెండు గ్రామాల పెద్దలు, నాయకులు బుద్ధ వెంకట్రావు, కాండ్రేగుల సంతోష్ కుమార్, దాడి వాసు, ఎన్. ఆర్. జి. ఆర్. ఎస్ సూపర్వైజర్ కాండ్రేగుల నాగేశ్వరరావు, వర్కర్స్ పాల్గొనారు.

## సునీతకు సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**దేవరాపల్లి, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** కష్టకాలంలో కొండంత భరోసాగా సీఎం సహాయనిధి పేదలకు ఉపయోగపడుతుందని నాగయ్యపేట పంచాయతీ టిడిపి నాయకులు అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ ఆదివారం అనకాపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అందులో భాగంగా మండలంలోని నాగయ్య పేట పంచాయతీకి చెందిన వేచలపు సత్యవతి కుమార్తె బైలపూడి సునీతకి లక్ష 5వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సీఎం రమేష్ అందించారు. ఈ కార్యక్రమంలో నాగయ్య పేట పంచాయతీ మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి సత్యవతి ఈశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు ఆదిరెడ్డి నాయుడు, స్టేట్ హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ వేచలపు నరేంద్ర, మాజీ వార్డు మెంబర్ చిటిమిరెడ్డి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేచలపు సత్యవతి సీఎం రమేష్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి,మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామాల్లో కొనసాగుతున్న టిడిపి సంతకాల సేకరణ



**దేవరాపల్లి, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడుపై మాజీమంత్రి వైసిపి నాయకులు అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, అంబటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి, పిఎసిఎస్ అధ్యక్షులు డి డి నాయుడు ఆధ్వర్యంలో తారువ టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లు సరోజ శ్రీనివాసరావు ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామాల్లో మంచి స్పందన లభిస్తుందని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పోతల రాజి నాయుడు, పిఎసిఎస్ డైరెక్టర్ పోతల కాసుబాబు, ఎన్ అప్పలనాయుడు, పి సింహాచలం నాయుడు, ఎన్ ఈశ్వరరావు, సూరిబాబు, నరసింహమూర్తి, నాయుడు అప్పారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి ఫార్మా కంపెనీలో పని చేస్తూ చనిపోయిన వర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి సిఐటీయు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** నక్కపల్లి ఫార్మా లో పనిచేస్తున్న కార్మికుడు ఫార్మాలో ప్రమాదవశాత్తు ఈనెల 6వ తేదీన మరణించడం జరిగింది మరణించిన కార్మికుడు చిరంజీవి సొంత గ్రామమైన నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి చెందిన కార్మికుడు కుటుంబాన్ని భార్య మాధవి తల్లి అప్పలరాజు అత్త మామ అప్పారావు రాము కుటుంబ సభ్యుల్ని సిఐటియు నాయకులు చెట్టు పల్లి గ్రామంలో చనిపోయిన వ్యక్తి ఇంటికెళ్లి విషయాలు అడిగి తెలుసుకున్నారు ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులకి ఎవరికీ సమాచారం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు తెలిపారు అని సిఐటియు నాయకులు అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శివ .చిరంజీవి మాట్లాడుతూ కుటుంబాన్ని ఆదుకోవాలని చనిపోయిన వ్యక్తికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని తల్లి అత్త మామ భార్య చనిపోయిన కార్మికుడు ఆధారపడి జీవిస్తున్నారని ఆ కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని అన్నారు.

## చల్లా కృష్ణవేణి దంపతులకు ఘన సత్కారం



**దేవరాపల్లి, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగయ్యపేట పంచాయతీ యాదవ సంఘ సభ్యులు అనకాపల్లి జిల్లా యాదవ మహిళ అధ్యక్షురాలు చల్లా కృష్ణవేణి, నానాజీ దంపతులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాణిపాకం టెంపుల్ బోర్డు డైరెక్టర్ గా, యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలుగా నియామకం కావడం పట్ల సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకాడ సతీష్, నంబారు గంగన్న, నంబారు గంగు, దేవర కళ్యాణ్, వాకాడ సతీష్, నొడగాల సతీష్, ఇసారపు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులుకు శంకుస్థాపన



**నందిగాం, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చంనాయుడు ఆదేశాలు మేరకు నందిగాం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,దిమిలాడ వ్యవసాయ సహకార సొసైటీ చైర్మన్ పినకాన అజయ్ కుమార్ చిన్నలవునిపల్లి గ్రామంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ఉద్దేశం ఏమిటంటే ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు గ్రామం నుంచి బయటకు వెళ్లడానికి తారు రోడ్లు వేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి వసంతరావు, కుశరాజు, కవిటి ధర్మారావు, పాలవలస. భుజంగరావు,గణపతి ,మధు, కాశి. చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ పాలవలస. రవికుమార్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఉమ్మడి విశాఖ జిల్లా పంచాయతీరాజ్ మినిస్టియల్ జాయింట్ సెక్రెటరీగా స్వామి



**చోడవరం (రావికమతం), ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విశాఖ జిల్లా పంచాయతీరాజ్ మినిస్టియల్ సంఘం జాయింట్ సెక్రెటరీగా చోడవరం ఎండిఓ ఎన్ సీతారామస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం విశాఖపట్నం జిల్లా పరిషత్ లో విజయనగరం జిల్లా మినిస్టర్ సంఘ అధ్యక్షులు మురళి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. దీనిలో జాయిన్ సెక్రెటరీలుగా ముగ్గురుని తకదరంగా ఎన్నుకున్నారు. వీరిలో ఒకరు చోడవరం మండలం ఎండిఓ సీతారామస్వామి. తనపై నమ్మకంతో ఎకగ్రీవ ఎన్నుకున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తన పదవికి న్యాయం చేస్తానని తెలియజేశారు.

# ఘనం గా ముగిసిన "శిఖర్ సే సాగర్ తక్"

**విశాఖ నగర స్వచ్ఛతకు సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సహకారం స్ఫూర్తిదాయకం.**






విశాఖపట్నం, మేజర్ న్యూస్ :

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహించిన 'శిఖర్ సే సాగర్ తక్' స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు బీచ్ పరిశుభ్రత, సైక్లోథాన్ కార్యక్రమాలతో ముగిశాయని ,విశాఖ నగర స్వచ్ఛతకు సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సహకారం స్ఫూర్తిదాయకమని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఆర్కే బీచ్ కాళీమాత దేవాలయం సమీపంలో జీవీఎంసీ, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ నిర్వహించిన బీచ్ పరిశుభ్రత, సైక్లోతాన్ కార్యక్రమాల్లో సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కుమార్ దిలీప్, ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్ పి సింగ్, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సంజయ్ మహారాజ్, విశ్రాంత ప్రొఫెసర్ ఎస్ రామకృష్ణారావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు నల్లనయ్య ముందుగా అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ జీవీఎంసీతో కలసి సంయుక్తంగా "శిఖర్ సే సాగర్ తక్" స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విశాఖ నగర ప్రజలలో పరిశుభ్రతపై మరింత చైతన్యం కలుగుతుందని, ముఖ్యంగా హిమాలయాల నుండి సముద్రాలు, నదులు, జలాశయాలు వరకు పరిశుభ్రతపై సులాబ్ ఇంటర్నేషనల్ చేపట్టిన స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తినిస్తున్నాయన్నారు ముఖ్యంగా విశాఖ నగర ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ వ్యర్థాలను కాలువలలో వేయరాదని, ఆ వ్యర్థాలు సముద్రాలలో కలసి జల జీవాలను నాశనం చేయడమే కాకుండా పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయన్నారు. జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులు పగలు,రాత్రులు విశాఖ నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నారని , ప్రజలు అవగాహనతో వ్యర్థాలను రోజు జీవీఎంసీ పారిశుద్ధక కార్మికులకు అందించి విశాఖ నగర పరిశుభ్రతకు అభివృద్ధికి సహకరించాలన్నారు.అనంతరం సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ "శిఖర్ సే సాగర్ తక్" సులాబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ హిమాలయాలు, సముద్రాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఇప్పటికే సులాబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఉత్తరాఖండ్, లక్నోలో దిగ్విజయంగా ఈ కార్యక్రమాలను నిర్వహించిందని, విశాఖ నగరం దేశంలోనే పరిశుభ్ర నగరంగా విశాఖ నగర ప్రజలు జీవీఎంసీ తీర్చిదిద్దుతుందని,అందుకే విశాఖ నగరంలో స్వచ్ఛత అవగాహన కార్యక్రమాలను రెండు రోజులు పాటు నిర్వహించామన్నారు. ఇది మొదటి దశ అని , ఇంకా మూడు దశల్లో బీచ్ బ్యూటిఫికేషన్, టాయిలెట్ కాంప్లెక్స్ నిర్మాణాలు, ఫిషర్మెన్ కమ్యూనిటీ అభివృద్ధి తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కు , జీవీఎంసీ యంత్రాంగానికి విశాఖ నగర్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రొఫెసర్లు ఎస్ రామకృష్ణారావు, వెంకయ్య, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ లు మాట్లాడుతూ 28 లక్షల గల విశాఖ నగర జనాభా పారవేస్తున్న చేస్తున్న వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులు పగలు, రాత్రులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ విశాఖ నగరాన్ని నిత్యం పరిశుభ్రంగా,సుందరంగా తీర్చిదిద్దుతున్నారని , ప్రజలు అవగాహన తో వ్యర్థాలను జీవీఎంసీ వాహనాలకు రోజు అందించాలని అన్నారు. విశాఖ నగర అభివృద్ధి కొరకు,ప్రజల అవగాహన కొరకు సులాబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఈ స్వచ్ఛత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్లు కేశవ ప్రసాద్, డిపిఓ నాగార్జున, సహాయక వైద్యాధికారి బి.ప్రసాదరావు ,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## భీమిలిలో వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం

**– పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి**

**– భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త చిన్న శ్రీను పిలుపు**

**భీమిలి, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** ఆదివారం భీమిలి నియోజకవర్గం,



చిట్టివలస గ్రామంలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస కళ్యాణ మండపం నందు జీవీఎంసీ 1,2,3,4 వార్డుల వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం జగ్గుబిల్లి ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) హాజరయ్యారు వారితో పాటు విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు , ఎమ్మెల్సీ కుంబా రవిబాబు , మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ , చిన్న శ్రీను కుమార్తె శ్రీ సహస్ర(సిరిమ్మ), కో ఆప్షన్ నెంబర్ సేనాపతి అప్పారావు , జోనల్ యువజన విభాగ అధ్యక్షులు అంబటి శైలేష్ తదితరులు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) మాట్లాడుతూ వార్డు కమిటీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న కొంతమంది కార్యకర్తలు టార్గెట్ చేసి, అక్రమంగా కేసులను పెడుతున్నారని, అటువంటి కేసులకు ఎవరు భయపడేది లేదని పేర్కొన్నారు. ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా 24 గంటలు మీకు అందుబాటులో ఉంటానని కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎవరికి ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉండాలని ముఖ్య నాయకులకు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు వార్డుల అధ్యక్షులు జగ్గుబిల్లి ప్రసాదు, భాస్కర్ రెడ్డి, నరసింగరావు ,రాంబాబు, కార్పొరేటర్ అక్రమాన్ని రామ్ నాయుడు , రమణారెడ్డి , వెంకటరెడ్డి ,హరి కిరణ్ , మధు, ఎల్లాజీ, ఈశ్వర్ రెడ్డి, వంశీ , షణ్ముఖరావు ,వెంకటేష్ , సత్యనారాయణ , వెంకటేష్ , మంగరాజు , ప్రభాకర్ నాయుడు, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మనాభంలో రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా

**● పరిమితికి మించి బ్లాస్టింగ్ చేస్తున్న ఆర్ఎస్ అనురాధ క్వారీ? ● పేలుళ్ల దాటికి ధ్వంసమవుతున్న కృష్ణాపురం, కురుపల్లి గ్రామ ప్రజల ఇల్లు ● ఎంఎస్ఎమ్ఈ పార్కుకు ఆమడ దూరంలో భారీ బ్లాస్టింగ్ లు ● గాఢ నిద్రలో సంబంధిత అధికారులు**



**పద్మనాభం, ఫిబ్రవరి 08, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో మైనింగ్ మాఫియా రెచ్చిపోతున్నారు. మమ్మల్ని ఎవరు ఆపేది, మా ఇష్టం అనే రీతిగా అడ్డగోలుగా పనులు చేసుకుంటూ వెళ్ళిపోతున్నారు. చుట్టుపక్క గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు కొంతమంది ఫిర్యాదు చేసినప్పటికీ, ఈ మైనింగ్ మాఫియా అడ్డగోలుగా చేస్తున్న పనులను అరికట్టలేకపోతున్నారు. మరి ముఖ్యంగా ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో జరిగినటువంటి బాంబు పేలుళ్ల దాటికి చుట్టుపక్క గ్రామాలైన కృష్ణాపురం,కురపల్లి లో ఉన్నటువంటి ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడే పరిస్థితి నెలకొంది. దీనికి ముఖ్య కారణం ఆర్ఎస్ అనురాధ క్వారీ యాజమాన్యం వారు పరిమితికి మించి బ్లాస్టింగ్ చేయడం వలన చుట్టుపక్క గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇలా పరిమితికి మించి బ్లాస్టింగ్ చేయడంపై చుట్టుపక్క గ్రామాల్లో ఉన్నటువంటి కొంతమంది ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు ఎవరు స్పందించకపోగా, తిరిగి ఈ మైనింగ్ మాఫియాకి కొమ్ము కాస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. సుమారుగా 30 అడుగుల లోతుకి బ్లాస్ట్ అయ్యే విధంగా బాంబులు అమర్చి అధిక మోతాదులో బ్లాస్ట్ చేస్తున్నారని, దీనివలన చుట్టుపక్కల గ్రామాలలో ఒక్కొక్కసారి భూకంపం వచ్చిందా అని ప్రజలు భయపడే విధంగా బ్లాస్టింగ్ జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. ఈ పేలుళ్ల దాటికి కృష్ణాపురం గ్రామంలో ఉన్నటువంటి ఇల్లులు, కృష్ణాపురం పద్మనాభం ప్రభుత్వ కాలనీలో ఉన్నటువంటి ఇల్లులు,కురపల్లి ప్రభుత్వ కాలనీలో ఉన్నటువంటి ఇల్లులు పగుళ్లు వస్తున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి, అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్నామని, ఈ క్వారీలో జరుగుతున్న బ్లాస్టింగ్ వలన ఎంతో కష్టపడి కట్టుకున్నటువంటి తమ ఇల్లులు పాడైపోతున్నాయని కొంతమంది ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిమితకు మించి బ్లాస్టింగ్ జరుగుతున్న ఈ క్వారీకి ఆమడ దూరంలోనే ఎంఎస్ఎంఈ పార్కును నిర్మించడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఈఎంఎస్ఎంఈ పార్కుకు అతి సమీపంలోనే బ్లాస్టింగ్ జరిగితే, రాబోయే రోజులలో పరిశ్రమల నిర్మాణానికి కూడా ఆటంకం కలిగే ప్రమాదం ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఈ క్వారీకి సుమారు 300 మీటర్ల దూరంలో స్ప్రింగ్ ఫీల్డ్ స్కూలు ఉన్నప్పటికీ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం లేదని వాదనలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా పద్మనాభం నుండి తగరపువలస వెళ్లే మార్గంలో రోడ్డుకి ఆనుకొని ఉన్న ఈ క్వారీ చేస్తున్న బ్లాస్టింగ్ లు వలన వాహన చోదకులు కూడా తీవ్ర భయోందనళకు గురి అవుతున్నారు. ఈ బ్లాస్టింగ్ ల వలన చుట్టుపక్కల గ్రామాల నుండి క్వారీ చుట్టూ ఉన్నటువంటి తోటలలో పశువులను మేత కొరకై తీసుకొస్తున్న సమయాలలో, పేలుళ్ల దాటికి కొన్ని సార్లు పశువులకు గాయాలు కూడా జరిగిన సందర్భాలు లేకపోలేదు. అంతేకాకుండా ఈ క్వారీ యాజమాన్యం వాళ్ళు సెలవు దినాలలో, ఉదయం 8 గంటల లోపల బ్లాస్టింగ్ చేస్తుండటం విశేషం. ఆ సమయాలలో అయితే అధికారులు ఎవరూ కూడా అందుబాటులో ఉండరని, తమకు నచ్చిన రీతిలో బ్లాస్టింగ్ చేసుకోవచ్చనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇలా ఉదయం పూట బ్లాస్టింగ్ చేసుకోమని, మైనింగ్ అధికారులే ఈ క్వారీ యాజమాన్యం వరకు సలహా ఇస్తున్నారనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. పద్మనాభం ప్రాంతంలో ఇలా రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా కు మైనింగ్ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. మైనింగ్ డిపార్ట్మెంట్లో ఉన్నటువంటి ఒక ముఖ్య అధికారి యొక్క ఆశీస్సులు ఈ యాజమాన్యం వాళ్లకు బలంగా ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్వారీ యాజమాన్యం వాళ్ళు ప్రభుత్వ విధి విధానాలకు వ్యతిరేకంగా మైనింగ్ చేస్తున్నారని, వాటికి మైనింగ్ అధికారులు కూడా సహకరిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ క్వారీ బ్లాస్టింగ్ వలన నష్టం జరుగుతున్న వాళ్లు ఎవరైనా మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తే, మేము తనిఖీకి ఎప్పుడు వస్తున్నాము, ఏ సమయంలో వస్తున్నామో అని క్వారీ యాజమాన్యం వాళ్లకు చెప్పి మరి అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు స్థానికంగా ఉన్న ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇలా పరిమితికి మించి మైనింగ్ చేస్తున్న క్వారీలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పద్మనాభం ప్రాంత ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.



# రౌడీషీటర్లు తీరు మార్చుకోవాలి..!

● శాంతిభద్రతల పరిరక్షణపై నగర పోలీసుల ఉక్కుపాదం ● చట్టవిరుద్ధ చర్యలకు సున్నా సహనం ● రౌడీషీటర్లపై నిరంతర నిఘా ● పీడీ యాక్ట్ అమలుకు సిద్ధం ● హద్దు మీరితే జైలు తప్పదు ● ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం..





(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

విశాఖ నగరంలో శాంతి భద్రతలను భంగం కలిగించే అంశాలపై ఎలాంటి సహనం చూపబోమని విశాఖ పోలీసులు మరోసారి స్పష్టం చేశారు. రౌడీషీటర్ల కదలికలపై కఠిన నిఘా కొనసాగిస్తూ, ప్రజల భద్రతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఆదేశాల మేరకు,ఆదివారం నగర పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ సందర్భంగా సంబంధిత అధికారులు రౌడీషీటర్లకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజాశాంతికి విఘాతం కలిగించే ఎటువంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనరాదని, చట్టాన్ని అతిక్రమించే చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని స్పష్టంగా తెలిపారు. సమాజంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. సత్ప్రవర్తనతో జీవిస్తూ,చట్టానికి లోబడి వ్యవహరిస్తేనే భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే మాత్రం కఠిన చర్యలు తప్పవని అధికారులు తేల్చిచెప్పారు. నగరంలో ఏ మూలనైనా శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు జరిగితే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై ఎవరైనా హద్దులు దాటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే, కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించడమే కాకుండా, అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేసి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరించారు. రౌడీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగుతుందని, వారి కదలికలన్నింటినీ పోలీస్ శాఖ పర్యవేక్షిస్తుందని తెలిపారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీస్ శాఖ ఏమాత్రం రాజీ పడబోదని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే తమ ప్రధాన బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా రౌడీషీటర్లలో మార్పు రావాలని, సమాజానికి మేలు చేసే దిశగా వారు నడవాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని కాపాడుతూ, నగరాన్ని ప్రశాంతంగా ఉంచడమే లక్ష్యంగా పోలీసులు తీసుకుంటున్న ఈ చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, విశాఖను సురక్షిత నగరంగా నిలబెట్టేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని ఈ కౌన్సిలింగ్ రౌడీ షీటర్ల కు ప్రతి విషయాన్ని తెలియజేసి వార్నింగ్ ఇచ్చారు.

# విద్యార్థులకు భద్రతపై అవగాహన సదస్సు..

● విద్యార్థులతో పెందుర్తి పోలీసులు ముఖాముఖి



(పెందుర్తి : మేజర్ న్యూస్)

సమాజంలో భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు విద్యార్థుల రక్షణే లక్ష్యంగా పెందుర్తి పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని నరవ బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల తో పోలీసులు ముఖాముఖి నిర్వహించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు సబ్ ఇన్‌స్పెక్టర్ జిలాని ఈ కార్యక్రమానికి హాజరైరు. ఈ సందర్భంగా విద్యార్థులకు సోషల్ మీడియా మోసాలు, సైబర్ నేరాల ద్వారా జరుగుతున్న మోసాలు, మహిళల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళల భద్రతకు ఉపయోగపడే శక్తి యాప్ వినియోగం గురించి కూడా విద్యార్థులకు వివరించారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోకూడదని, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రద్ధగా పాల్గొని ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహనతో పాటు ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత ప్రవర్తన పెంపొందించడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు. విద్యార్థుల భద్రత మరియు నేర నివారణ దిశగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పెందుర్తి పోలీసులు పేర్కొన్నారు.



# నగర వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు..

● మిలన్-ఐఎఫ్ఆర్ నేపథ్యంలో విశాఖ నగరం కట్టుదిట్టం

(పెద గంట్యాడ : మేజర్ న్యూస్)

మిలన్--ఐఎఫ్ఆర్ వంటి కీలక అంతర్జాతీయ కార్యక్రమాలు త్వరలో జరగనున్న నేపథ్యంలో విశాఖ నగరంలో భద్రతను మరింత పటిష్టం చేశారు. నగర ప్రజల రక్షణే ప్రధాన లక్ష్యంగా విశాఖ నగర పోలీసులు ముందస్తు భద్రతా చర్యలను ముమ్మరం చేస్తూ, ఆదివారం రాత్రి నగర వ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలు అన్నింటినీ కవర్ చేస్తూ ప్రత్యేక బృందాలతో వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులు, వస్తువులపై లోతైన తనిఖీలు నిర్వహించారు. రాత్రి వేళల్లో నేరాలకు అవకాశం లేకుండా నగరమంతా పోలీసుల నిఘా కొనసాగింది. అదేవిధంగా నగరంలోని లాడ్జీలు, హోటళ్లలో కూడా విస్తృత తనిఖీలు నిర్వహించారు. అతిథుల వివరాలు, రిజిస్టర్‌లను పరిశీలిస్తూ, అనధికారికంగా బస చేస్తున్న వ్యక్తులపై దృష్టి సారించారు. భద్రతాపరమైన లోపాలు ఏవీ తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ సమన్వయ తనిఖీలతో నగరంలో శాంతిభద్రతలు మరింత బలోపేతమయ్యాయి. పోలీసుల అప్రమత్తతతో ప్రజల్లో భద్రతపై విశ్వాసం పెరిగింది. పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ తనిఖీలు నేరగాళ్లకు హెచ్చరికగా మారాయి. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా సంఘటనలు ఏవైనా కనిపిస్తే వెంటనే డయల్ 112 ద్వారా లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే విశాఖ నగరాన్ని ఎప్పుడూ సురక్షితంగా ఉంచగలమని తెలిపారు.



## చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి సందర్భంగా రక్తదాన కార్యక్రమం



**సాగర్ నగర్, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** ఈనెల19 వ తారీకు జరగబోయే ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఎండాడ మండలం చత్రపతి శివాజీ మహారాజ్ వింగ్ నూతేష్ చంద్ర వైభవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమానికి నార్త్ సబ్ డివిజన్ ఏసిపి అప్పలరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం అప్పలరాజు మాట్లాడుతూ నేటి యువత ఛత్రపతి శివాజీని స్పూర్తిగా తీసుకొని సమాజంలో క్రమశిక్షణతో మంచికోసం పోరా డాలి తప్ప చెడుజోలికి పోకూడదని అన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కే ఎన్ పి చక్రవర్తి మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపనకై మరాఠా గడ్డపై మొగలులను అడుగుపెట్టనివ్వకుండా, తన యుద్ధ నైపుణ్యంతో అనేక రాజ్యాలను గెలిచి హిందూ రాష్ట్రం స్థాపించారన్నారు. యువత లో ధైర్యాన్ని దేశభక్తిని నింపడానికి సామాజికంగా చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క గొప్పతనాన్ని యువతకు ధైర్యం క్రమశిక్షణ మరియు దేశభక్తి నేటికి కోట్లాదిమందికి స్ఫూర్తిదాయకం కావాలని యువ తకు వివరించారు.. ఈ కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షులు ఓ మాధవ్, కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ కామేష్, భీమిలి నియోజ కవర్గ కో కన్వీనర్ కైలాష్ రెడ్డి, ఎండాడ మండల అధ్యక్షులు సిహెచ్ నాగరాజు (6.8 వ )వార్డ్ అధ్యక్షులు జి ఆర్ ఎస్ ఎన్ రాజు, రాఘవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సుబ్బరాజు చంద్రశేఖర్ రాజు సోషల్ మీడియా కన్వీనర్ బి అంకమ్మరావు పెండ్యాల శ్రీనివాస్, రత్న శేఖర్ కె సీతామ హాలక్ష్మి, సరస్వతి, రుక్మిణి, కె అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

## బావికొండ వద్ద అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి

– ఇమేజినోవేట్ కంపెనీకి ఇచ్చిన భూములను వెనక్కి తీసుకోవాలి –బౌద్ధ చారిత్రక ఆధారాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే –బుద్ధిష్ట్ మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దానికి చెందిన బావికొండ బౌద్ధ క్షేత్రం వద్ద జరుగుతున్న అక్రమ నిర్మాణాలను నిలుపు దల చేయాలని బుద్ధిష్టి మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరంలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ధర్మా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బావికొండ బౌద్ధ క్షేత్రాన్ని అనుకొని ఇమేజినోవేట్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించిందని ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధమన్నారు. ఆ కంపెనీ ఇప్పటికే నిర్మాణాల ప్రక్రియను చేపట్టిందని దానివల్ల బావికొండ బౌద్ధ చారిత్రక ఆధారాలకు ప్రమాదం వచ్చిందన్నారు. బావికొండ క్షేత్రం రాష్ట్ర ప్రభుత్వ శాఖ పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఉన్నప్పటికీ దాన్ని కాపాడే ప్రయత్నం ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పాల్గుణ రావు చేయటంలేదని విమర్శించారు. క్షేత్రం భూములసరిహద్దుకు 300 మీటర్లు దాటిన తర్వాత మాత్రమే ఇతరులకు భూముల కేటాయింపులు జరగాలని పురావస్తు శాఖ నిబంధనల ఉన్నప్పటికీ దానికి విరుద్ధంగా క్షేత్రాన్ని అనుకుని భూములు కేటాయించారన్నారు. నిషేధిత స్థలంలో నిర్మాణాలకు చదును చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బావికొండ క్షేత్రానికి పొడవునా సరిహద్దులో ఇమేజినోవేట్ క్యాంపస్ నిర్మాణాలకు దిగిందన్నారు దీనివల్ల బౌద్ధ చారిత్రక, సాంస్కృతిక వారసత్వం దెబ్బతింటుందని దీన్ని ఎవరు వెనక్కి తీసుకురాలేరని తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా సాగుతున్న అభివృద్ధి పనులను తక్షణమే ఆపాలని ఆ కంపెనీకి ఇచ్చిన భూములను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బౌద్ధ క్షేత్రాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న పురావస్తు శాఖదేనని గుర్తు చేశారు . బావికొండకు సమీపంలోనే ఉన్న తొట్లకొండ చారిత్రిక బౌద్ధ క్షేత్రంలో కూడా అనేక అక్రమ నిర్మాణాల జరుగుతున్న నేపథ్యంలో దీనిపై తాము కోర్టుకు వెళ్ళగా మధ్యంతర ఉత్తర్వుల ద్వారా అక్కడ ఎలాంటి పనులు జరగకుండా నిలుపుదల చేశారన్నారు . అయినప్పటికీ హైకోర్టు ఆర్డర్లకు విరుద్ధంగా అక్కడ క్యాంటీన్ ఏర్పాటు చేశారన్నారు.